ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	కేవలం ఏజెంటు ద్వారా	కార్డు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	3-75	4-35	4-90
మూడు నెలలకు	11-00	13-00	14-50
అర్ధసంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజరు "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర)



సంపుటి 11 : సంచిక 96 * సికిందరాబాద్ 6—1—1971 బుధవారం * 6 పేజీలు : 12 పైసలు

గ్రామీణప్రాంతాలలో ఉపాధికల్పనకు సాలుకు 50కోట్లవ్యయంతో పథకం

ఏప్రిల్ నుండి అన్ని జిల్లాలలో అమలుకు కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 5 (పి.టి.ఐ., యు.ఎన్.ఐ.)

గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికై సాలుకు 50 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర పథకాన్ని చెపట్టినది.

1971 ఏప్రిల్ నుండి యీ పథకాన్ని అమలు చేయాలని నేడిక్కడ సమావేశమైన కేంద్ర మంత్రివర్గం నిర్ణయించినది.

దేశంలోని అన్ని జిల్లాలలో అమలు పరచే యీ పథకంవల్ల 4 లక్షల 20 వేల మందికి లాభం చేకూరుతుంది

జిల్లా అభివృద్ధి ప్రణాళికలలో ఇమిడే విధంగా వివిధ కార్మిక ప్రోత్సాహక పథకాలను చేపట్టి తక్షణం ఉపాధి కల్పించడమే యీ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమాలకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు, సన్నాహాలను తక్షణం ప్రారంభిస్తారు.

వివిధ రాష్ట్రప్రభుత్వాలద్వారా కేంద్ర సహకారమే యీపథకాన్ని అమలు పరుస్తుంది. సమాజాభివృద్ధి బ్లాకులలో నివుంది ద్వారా యీపథకం అమలు చేయించడానికిగాను కేంద్ర ఆహార వ్యవసాయ సమాజాభివృద్ధి, సహకార శాఖలు ఒక యంత్రాంగాన్ని రూపొందిస్తున్నాయి. ఈపథకం అమలుకు అవసరమైన మార్గదర్శక సూత్రాలను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలోనే పంపిస్తారు

రైతులకు వ్యవసాయపు పనులులేని కాలంలో పనులు కల్పించడం ద్వారా ఆదనపు ఆదాయానికి అవకాశాలు కల్పిస్తారు.

ప్రభుత్వోద్యోగులు ధైర్యయ్యే వయసును తగ్గించే ప్రసక్తిలేదు'

అధికార ప్రకటనలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 5 (పి.టి.ఐ)

ప్రభుత్వోద్యోగులు పదవీ విరమణచేసే వయసును 60 నుండి 55 సంవత్సరాలకు తగ్గించాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కొద్ది రోజులుగా 'పుకార్లు' వ్యాపించినందువల్ల ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేసేందుకు ఈ ప్రకటన విడుదల చేసారు.

తెలంగాణాలో 14 స్థానాలకు అధికార కాంగ్రెస్ పోటీ

ప్రజాసమితి నిర్ణయంవల్ల కలిగే నష్టం లేదని నరసారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, జనవరి 5 (యు.ఎన్.ఐ)

ప్రజాసమితిని రాజకీయ పార్టీగామార్చి, సమితి పక్షాన ఎన్నికలలో పోటీ చేసినంత మాత్రాన అది తమ పార్టీపై ఎటువంటి ప్రభావాన్ని కలిగించజాలదని అధికార కాంగ్రెస్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ పి. నర్సారెడ్డి నేడిక్కడ అన్నారు.

రాష్ట్రంలో అన్ని లోక్‌సభ స్థానాలకు తమ అభ్యర్థులను నిలిపేందుకు పార్టీ ఇది వరకే నిర్ణయించినదనీ, అయితే సిద్ధాంత పరమ్యుంగల పార్టీతో ఎన్నికల ఒప్పందానికి సిద్ధమేననికూడా ఆయనచెప్పారు.

పార్టీ పార్లమెంటరీబోర్డుకు అభ్యర్థుల జాబితాను సమర్పించడానికి తాను ఈనెల తేదీన ఢిల్లీ వెళ్ళుతున్నట్లు ఆయన తెలిపారు.

తెలంగాణా అభివృద్ధి, ఉద్యోగాల విషయంలో తెలంగాణా ప్రాంతీయులను సంతృప్తి పరిచేందుకుగాను అభివృద్ధి పథకాలను అమలు పరిచేందుకు ప్రధాని, ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారనీ ఆయన అన్నారు.

ప్రాంతీయ అసమానతల రూపుమాపేందుకు అమలుపరిచే అభివృద్ధి పథకాల విషయంలో కేంద్రం జోక్యంచేసుకోవడం, సహాయం చేయడం ఆహ్వానింపదగిన అంశాలేనని ఆయన చెప్పారు.

రాజకీయ ప్రయోజనాలకోసం ఆవేశంతోకాక ఎట్టి నిర్ణయాలైనా వెనుకముందున తెలంగాణా ప్రాంతానికి లాభదాయకం కాకూడదని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంతోసహా రాష్ట్రంలోని ప్రజలందరూ ప్రధాని అభివృద్ధికర విధానాలపట్ల విశ్వాసం కలిగిఉన్నారని శ్రీ నర్సారెడ్డి అభిప్రాయం వ్యక్తపరిచారు.

తెల్లచెరినుండి పోటికి కృష్ణమీనన్ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 5 (యు.ఎన్.ఐ)

[illegible] లోక్‌సభకు పోటీ [illegible] శ్రీ వి. కృష్ణమీనన్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

పోటి చేయతాడని ముత్యాలరావు నిర్ణయం

హైదరాబాద్, జనవరి 5 (యు. ఎన్ ఐ)

లోక్‌సభకు జరిగే అర్ధాంతర ఎన్నికలలో తాము పోటీ చేయదలపడం లేదని కేంద్ర ప్రభుత్వ మాజీ ఉపమంత్రి జె. బి. ముత్యాలరావు నేడు ప్రకటించారు.

శ్రీ ముత్యాలరావు 1952 నుండి లోక్‌సభ సభ్యులుగా ఉన్నారు. తెలంగాణా ప్రాంతంలోని మహబూబ్‌నగరం జిల్లా నాగర్‌కర్నూల్ నియోజక వర్గంనుండి ఆయన లోక్‌సభకు ఎన్నికయినారు. తమ నిర్ణయాన్ని ప్రధానికి, అధికార కాంగ్రెస్ అధ్యక్షునికి స్వయంగా తెలియచేయడానికి ముత్యాలరావు నేడు ఢిల్లీకి వెళ్ళారు.

ఇండిపెండెంటుగా పోటి చేయాలని థిల్లాన్ సంకల్పం

చండీగఢ్, జనవరి 5 (యు ఎన్.ఐ)

రద్దయిన లోక్‌సభ స్పీకర్ గుర్దదయాళ్ సింగ్ థిల్లాన్ ఇండిపెండెంటు అభ్యర్థిగా క్రాన్‌గ్రాన్ నియోజకవర్గం నుండి లోక్‌సభ ఎన్నికలలో పోటి చేయ సంకల్పించారు.

ఒరిస్సా అసెంబ్లీకి అర్ధాంతర ఎన్నికలు?

భువనేశ్వర్, జనవరి 5 (పి టి.ఐ)

ఒరిస్సా విధానసభకు కూడా అర్ధాంతర ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

ఒరిస్సా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న జనకాంగ్రెస్ నాయకుడు శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్ గవర్నరును కలుసుకొని అర్ధాంతర ఎన్నికలు జరిపించాలని కోరారు.

గవర్నర్ నేటి సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌దేవ్‌ను పిలిపించి మాట్లాడారు ఉపముఖ్యమంత్రి శ్రీ ప్రధాన్ కూడా గవర్నర్ విజ్ఞప్తిపై ఈ సంభాషణలో పాల్గొన్నారు.

అర్ధాంతర ఎన్నికల విషయంలో ఇదమిత్థమైన ఒక నిర్ణయానికి తాము రాలేదని ముఖ్యమంత్రి శ్రీ సింగ్ దేవ్ గవర్నరుకు చెప్పినట్లు రాజ్‌భవన్ నుండి వెలువడిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకవేళ అర్ధాంతర ఎన్నికలు జరిగితే లోక్‌సభ ఎన్నికలతో పాటే జరగాలని శ్రీ సింగ్‌దేవ్ కోరారు.

(జనకాంగ్రెస్ పద్దతు ఉపసంహరణ వివరాలు రెండవ పేజీలో)

కొత్త చమురు శుద్ధి కర్మాగారంపై నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 5 (పి టి.ఐ)

వాయవ్య ప్రాంతంలో కొత్త చమురు శుద్ధి కర్మాగారాని నెలకొల్పే విషయంపై కేంద్ర మంత్రివర్గం తన నిర్ణయాన్ని నేడు వాయిదా వేసింది. దీనిని నెలకొల్పేందుకు సాధ్య, అసాధ్యాలకు సంబంధించిన నివేదికను ఇంకా రూపొందించనందువల్ల ఈ నిర్ణయాన్ని వాయిదా వేసారు.

వంటకు ఉపయోగించే గ్యాస్‌ధరపై నిర్ణయాన్ని కూడా మంత్రివర్గం వాయిదా వేసింది.

తోటపల్లి గ్రామంలో పూరిపాక దగ్ధమై నలుగురి మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, జనవరి 5

కల్వకుర్తి తాలూకాలోని తోటపల్లి గ్రామంలో నాలుగు రోజుల క్రితం ఒక పూరిపాకకు అకస్మాత్తుగా నిప్పు అంటుకుని నలుగురు మరణించారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు అంగీకరిస్తేనే పథకాలపట్టికతో పాత్రు

ప్రజాసమితి తీర్మానంపై చెన్నారెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 5

తెలంగాణా ప్రజాసమితిని రాజకీయ పార్టీగా గత రాత్రి ప్రకటించడంతో లోక్‌సభకు జరిగే అర్ధాంతర ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌కు-ప్రజాసమితికి మధ్య పోటి తప్పని పరిస్థితి ఏర్పడినది.

తెలంగాణా సమస్యను 1977 వరకు అవరిష్కృతంగా ఉంచడం ప్రజలలో ఉద్రేకం కొనసాగడానికి అవకాశం ఇవ్వడంకన్నా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు, వెను వెంటనే అధికార కాంగ్రెస్‌లోను. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రభుత్వ స్థాయిలోను నిర్ణయం గైకొనాలని గత రాత్రి ప్రజాసమితి ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రభుత్వం కనుక ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు అంగీకరించే పక్షంలో ప్రజాసమితి అర్ధాంతర ఎన్నికలలో అభ్యర్థుల [illegible] తెలంగాణా ప్రజాసమితిని [illegible] స్థాయి రాజకీయపార్టీగా మార్చాలని, తమ ఎన్నికల సంఘం సిద్ధపరచినట్టు తెలంగాణాలోని 14 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టాలని సమితి కార్యవర్గం మరో తీర్మానం చేసినది

ప్రధానికి మద్దతు

నేటి ఉదయం పత్రికాగోష్ఠిలో సమితి [illegible] అనేదానికి ప్రజాసమితి [illegible] కొనసాగుతుందని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

కాంగ్రెస్‌కు సవాలు

ఎన్నికలలో ప్రజాసమితికి మెజారిటీ వోట్లువచ్చినపక్షంలో ప్రత్యేకతెలంగాణాను అంగీకరిస్తూ అధికారకాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం ఆమోదించేపక్షంలో ప్రజాసమితి

(మిగతా 2వ పేజీలో)

స్వతంత్రపార్టీ కూడా చేరడం ఖాయం

నిజలింగప్ప ప్రకటన

బొంబాయి, జనవరి 5

లోక్‌సభకు జరుగనున్న అర్ధాంతర ఎన్నికలలో ప్రతిపక్షకాంగ్రెస్ జనసంఘం. సంయుక్త సోషలిస్టు పార్టీల జాతీయ ప్రజాస్వామిక ఐక్యసంఘటనలో స్వతంత్ర పార్టీకూడా తప్పక చేరగలదని ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడుఇక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

జాతీయస్థాయిలో జాతీయప్రాంతీయ కూడా తమ ఐక్యసంఘటనలో చేరగలదని విశ్వసిస్తున్నట్టు ఆయన తెలియజేసారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ నేటి ఉదయం శ్రీ మసానీని కలుసుకొని మాట్లాడారని ఆయన చెప్పారు

మహారాష్ట్ర: గైక్వాడ్ నాయకత్వంలోని రిపబ్లికన్ పార్టీతో ఎన్నికల ఒప్పందానికి మహారాష్ట్ర అధికార కాంగ్రెస్ నేడు అంగీకరించింది. ఐతే పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీతో ఒప్పందానికి అవకాశం లేదని కాంగ్రెస్ ప్రకటించింది. వి.ఎస్.పి నాయకులతో అధికార కాంగ్రెస్ నాయకులు నేడు జరిపిన చర్చలలో ఎట్టి అంగీకారమూ కుదరలేదు.

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలలో పోటికి సంబంధించి జనసంఘం, ఎస్.ఎస్.పి. ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య లోక్‌సభ స్థానాల విషయమై నేడు ఒప్పందం కుదిరింది.

[illegible] ఇరువురు [illegible] స్థానాల విషయమై నిర్ణయం జరుగవలసి ఉంది.

పాట్నా: బీహార్‌లో లోక్‌సభ ఎన్నికలకు త్వరలో కొత్త తేదీలను ప్రకటిస్తారు

ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘం, ఎస్.ఎస్.పి. ఐక్య సంఘటనలో [illegible]

(మిగతా 5వ పేజీలో)

తెలంగాణా సమస్యకు ఏదో ఒక పరిష్కారం కై ప్రయత్నం: జగజీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 5 (యు.ఎన్.ఐ)

తెలంగాణా సమస్యకు ఏదో ఒక పరిష్కారమార్గం కనుగొనడానికి ప్రయత్నిస్తామని అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ నేడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

అవసరమైతే, సంప్రతింపుల కోసం, ప్రజాసమితి నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డిని మరోసారి ఢిల్లీకి పిలిపిస్తామని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారం కానట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ విజయావకాశాలు ఎలా ఉంటాయని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ పైవిధంగా అన్నారు.

తెలంగాణా సమస్యను గురించి రేపు వర్కింగ్ కమిటి చర్చిస్తుందా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన జాట వేసారు.

అధికార కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక వర్కింగ్‌కమిటి రేపు జరగనున్నదని శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు

9వ తేదీన ఢిల్లీకి ముఖ్యమంత్రి పయనం

హైదరాబాద్, జనవరి 5

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి ఈ నెల 9వ తేదీన ఢిల్లీ వెడతారు. ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభకు పోటిచేసే అధికార కాంగ్రెస్ అభ్యర్థులను గురించి జనవరి 10వ తేదీన ఢిల్లీలో తుది నిర్ణయం గైకొంటారు

ప్రధాని భద్రతకు ఏర్పాట్లు చేయడం రాష్ట్రాల బాధ్యత

హోంశాఖవర్గాల వివరణ

న్యూఢిల్లీ, జనవరి 5 (యు.ఎన్.ఐ)

అధికార పర్యటన జరిపినా లేక పార్టీ తరపున పర్యటించినా ప్రధానికి తగినంత భద్రత కల్పించడం రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాల తప్పనిసరి బాధ్యతనని హోమ్‌శాఖ వర్గాలవల్ల తెలిసింది.

శాంతి భద్రతల విషయంలో రాష్ట్రాలపై ఉన్న బాధ్యత అలా ఉంచి, వైవిధ్యంలో రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య స్పష్టమైన ఒప్పందాలు ఉన్నాయని ఈ వర్గాలవారు పేర్కొన్నారు దేశం స్వాతంత్ర్యం సాధించిన నాటినుండి ఈ విషయంలో లిఖితపూర్వక ఆదేశాలు నివిడంగా ఉన్నాయి

ప్రధాని తన పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారంకోసం ప్రయాణించే సభలకయ్యే ఖర్చును రాష్ట్రాలు భరించనక్కర్లేదని హోమ్ శాఖ వర్గాలవల్ల తెలిసింది. అయితే ప్రధాని భద్రతకోసం రవాణా సౌకర్యాలతోసహా నిర్దిష్టమైన పరిధిలో కొన్ని ఏర్పాట్లను రాష్ట్రాలు చేయవలసి ఉంటుంది.

అయితే ప్రధాని తన పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు పర్యటించే సందర్భంలో పౌరికాపర్లు దిగడానికి వేదికలను ఏర్పాటు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల కుందదు.

మలేసియా వరదలలో 30 మంది మరణం

కౌలాలంపూర్, జనవరి 5 (రాయిటర్)

మలేసియాలో తూపాను, వరదలవల్ల 30 మంది మరణించారు. లక్షమంది నిరాశ్రయులైనారు.

ప్రజాసమితిని రాజకీయ పార్టీగా మార్చడంపై కొండాలక్ష్మణ్ విమర్శ

టి. పి. సి. సి. లో చేరాలని కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 5

ప్రజాసమితిని రాజకీయ పార్టీగా మార్చుకున్నట్టు ప్రకటించడం కేవలం శ్రీ చెన్నారెడ్డి వర్గం తన స్వప్రయోజనాల ఆశించి చేసినట్టిదేనని తెలంగాణా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కొండా లక్ష్మణ్ నేడొక ప్రకటనలో విమర్శించారు

ప్రజా సమితిలో చేరి తెలంగాణావారు ఎంతో కృషి చేసిన అనేక మంది ఇతర పార్టీలకు చెందిన వారిపట్ల తృణీకార, ధోరణిని చూపెట్టడమే ఈ తీర్మానం ధ్యేయమని శ్రీ కొండా లక్ష్మణ్ విమర్శించారు.

రాజకీయ పక్షంగా రూపొందిన ప్రజాసమితి తెలంగాణాలోని అన్ని లోక్‌సభ స్థానాలకు పోటి చేస్తుందని ప్రకటించడం నీతి నిజాయితీలతో తెలంగాణా రాష్ట్రం కోసం ఇన్నాళ్ళు పోరాడిన కాంగ్రెస్ పార్టీ వారికి, ఇతర పార్టీలకు చెందిన వారికి ఒక సవాలు వంటిదని ఆయన అభిప్రాయ పడ్డారు

తెలంగాణా కోసం ఎందరో కాంగ్రెస్

(మిగతా 5వ పేజీలో)

నగరంలో ఉష్ణాంశ

గరిష్ఠ ఉష్ణోగ్రత	27
కనిష్ఠ ఉష్ణోగ్రత	12

ఆకర్షణీయమైన కానుక పథకంతో
15—1—1971 తేదీ వరకు
సంక్రాంతి విక్రయం
కానున్న పండుగకు ఇప్పుడే కొనండి
ఆధునిక టెరిన్, టెరికాట్స్ మరియు కాటన్
జీన్స్‌పర్టులు, షర్ట్‌పర్టులు, ప్యాంట్లు మరియు పైజమాలు
ఆకర్షణీయమైన బాబాసూట్లు, ప్రాకులు, ఉన్ని అల్లిక దుస్తులు, స్వెట్టర్లు, పుల్లర్లు అన్నిరకముల వస్త్రాలు
సిల్వర్ ఆర్మార్ మరియు హార్వెస్ట్ టోన్స్
దుస్తులకు డీలర్లు
కానుక పథకం
ప్రతి రూ. 25/- కొనుగోలుకు ఒక స్టెయిన్ స్కీడు
ప్రతి రూ. 50/- కొనుగోలుకు ఒక బాల్‌పెన్
ప్రతి రూ. 100/- కొనుగోలుకు ఒక పౌంటెన్‌పెన్
Ram's APPAREL
652, RASHTRAPATHI ROAD
SECUNDERABAD - 3
PHONE: 75412
ఆకర్షణీయమైన రీజెంట్ వస్త్రాలు మీకు ఇక్కడ లభిస్తాయి.
సూపర్‌బజార్, ఛాంబర్లీ, హైదరాబాద్ మరియు సికిందరాబాద్.





పంచాంగం

బుధవారం, జనవరి 6

శ్వసిశ్రీ చాంద్రమాన సాధారణనామ సంవత్సర పుష్యశుక్ల దశమి సాయం గం॥ 6-58 ని॥ల వరకు తదుపరి ఏకాదశి. భరణి. రాత్రి గం॥ 2-07 ని॥ల వరకు. తర్వాత కృత్తిక. వర్జ్యం మధ్యాహ్నం గం॥ 12-48 ని॥ల నుండి గం॥ 2-22 ని॥ల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహ వసతియందు మార్పులకూ, బంధు మిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత, నాట్య, చలనచిత్ర రంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగం :- వెండి బంగారములు, యథాతథముగా నుండును నూనెలూ, నూనెగింజలూ, ప్రత్తి, జనపనార, స్థాకులు, షేర్ల ధర తగ్గును.

ఆంధ్రభూమి

బుధవారం, 6 జనవరి 1971

రానున్న ఎన్నికలు - వోటర్లకు అగ్నిపరీక్ష

తప్పదు;— వాతావరణంలో "అణుధూళి" వలె, అర్థాంతర ఎన్నికల "ఉద్వేగ"ధూళి సాంద్రతరమవుతున్నది;- అత్యధిక జనావళికి ఎన్నికలతో వ్యక్తిగత అనుబంధం లేకపోయినా, పరిసరాల ప్రభావాన్ని అధిగమించడం కష్టం;- నిరసంపదలూ, భిన్నాభిరుచులూ, రెండింటికీ నోచుకున్న అదృష్టవంతులు ఎన్నికల గురించిన ఆర్భాటాలకు దూరంగానూ, ఆలోచనావిధికి అందని మనోవీధిలోనూ, బహుశా జీవించగలరు;- బనారసే, ఎన్నికల సంరంభం సముద్రం హోరువలె వాళ్లను వెంటాడుతుంది;- వినబడుతుంది;— రేడియో "మీట"నొక్కితే, పత్రిక తిరగవేస్తే, పరిచితులను వలకరిస్తే, ఎన్నికల సమస్యలు, వివరాలు, వార్తలు,- వినబడతాయి;- కనబడతాయి;— "మార్చి" నెల నగం గడిచినంతవరకూ దేశజనావళికి ఎన్నికల ధ్యాసతప్పదు;- వాటి "నేపథ్య సంగీత" కోలాహలం అంతకన్నా తప్పదు.

వాటి గురించి ఆలోచించరాదనే మనస్తత్వం మంచిదికాదు;- ప్రజాస్వామ్య వ్యవస్థలో వయోజనులందరూ శ్రద్ధ వహించాలి;- "మన చేతులలో ఏముంది?- రాజకీయ క్రీడా కారులున్నారు;- సంఘానికి వాళ్లు పెత్తందార్లు;- సిద్ధాంతరీత్యా స్వామ్యం ప్రజలది;- ఆచరణలో మాత్రం సామాన్యులందరమూ నిస్సహాయులము."- అనే నిరాశా భావంతో జనావళి ఇంతవరకూ కాలక్షేపం చేసింది;- ఎక్కడికక్కడ "నాయకులను" విశ్వసించి, వాళ్లను ప్రజలు అనుసరిస్తూ వచ్చారు.

ఎక్కడికి వచ్చారు?-అరాచక దశకు;- జీవనావనర వస్తువుల మృగ్య ధరల విపణి వీధికి;— నైతిక నిలువులన్నింటినీ అవలీలగా కర్మాగారంలో పడవేసి భస్మీపటలం చేస్తున్న రాజకీయ నాయకుల స్వప్రయోజనాల ఉత్పత్తి స్థలానికి;- జాతి జనావళి అందరూ ఇవాళ అక్కడికి వచ్చారు.

అక్కడికి వచ్చిన తరువాతనైనా వయోజన వోటర్లకు స్వస్వరూప జ్ఞానం రావాలి;— తప్పదు;— అభిలాష ఉన్నంత మాత్రాన అవగాహన రానేరదు;— నిజమేగాని, ఎవరికి వారు [అనగా రాజకీయ, ఆర్థికరంగాలలో దురాశల ఫలాపేక్షలూ, బలాధిక్యమూ, లేనివారు] తమ నిత్యజీవన సమస్యలను పరిశీలించాలి;- కొంత లౌకికజ్ఞానమూ, నేలబారు ఆలోచనాశక్తీ ఉంటే చాలును:- రాజకీయ నేతల ప్రచారార్భాటం వెనుకనున్న ప్రేరణలను గ్రహించగలరు.

తప్పదు;— తమ దుర్భరసమస్యలను సృష్టిస్తున్న దెవరో, దేశాన్ని హీనస్థితికి ఎవరు దిగజార్చారో, ప్రతి పౌరుడూ బాధ్యతాయుతంగా ఆలోచించాలి:- నినాదాలు విని సంతోషించడం, ఆశలు పెంచుకోవడం, శ్రేయస్కరంకాదు;- ఇరవై రెండు సంవత్సరాల నుండి నినాదాలు రాజ్యమేలుతున్నాయి;— వాటి వ్యామోహ ప్రవాహంలో జనావళి జలక్రీడలాడి నవసమాజ నిర్మాణం కోసం ఎదురుచూశారు:- అడుగడుగునా దగాపడి, నిస్సహాయ జీవనం గడిపారు;- ఎందువల్ల? రాజకీయ పరిజ్ఞానం లోపించింది.

నిశితముగా ఆలోచించాలి;— తప్పదు;- సమస్య ఏదైనా కావచ్చును;- ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్మాణం, బెంగాల్‌లో దారుణ హింసాకాండ, ధరల పెరుగుదల, త్రివిక్రమరూపందాల్చిన ప్రభుత్వ యంత్రాంగం, విద్యార్థుల అశాంతి, భీకరస్థాయి చేరుకొన్న నిరుద్యోగ సమస్య, రాజభరణాలు, బ్యాంకుల జాతీయకరణ,- అన్నింటిగురించీ క్షుణ్ణంగా ఆలోచించాలి:- అర్థాంతర ఎన్నికలు ఎందుకు వచ్చాయి? ప్రగతి నిరోధకులెవరు?- "సోషలిజమ్"అంటే ఏమిటి?- దేశంలో ఇన్ని పార్టీలెందుకు? పార్టీల "కలయిక"కూ, సర్దుబాటుకూ వ్యత్యాసమేమిటి?- కుల, మత, ప్రాంతీయ, దురభిమానాలను రెచ్చగొట్టి స్వప్రయోజనాలను సాధించుకుంటున్న వారెవరు?-

తప్పదు;- వయోజనవోటర్లు ఆలోచించాలి;- నినాదాల "వశీకరణ మూలికల"ను అవతల పారవేయాలి;- వాటికి మహిమ లేదు.

ఓంప్రథమం మనరాష్ట్రంతో ప్రారంభించి, తెలంగాణా రాష్ట్ర నిర్మాణ సమస్యను తీసుకుందాము;- రెండు ప్రముఖాంశాలను గమనించాలి;- విశాలాంధ్ర రాష్ట్రంవల్ల కొన్ని ప్రయోజనాలున్నాయి;- అంతవరకూ నిజం;- అవి నెరవేరలేదంటే, కారకులు రాజకీయ నాయకులు;- అంతేగాని, మూలాధారమైన సదాశయం కాదు;— మంచిది;- సదాశయం ఏదైనా సరే, దానికి "స్వయంశక్తి" లేదు గనుక, ఆశయాన్ని అచంచలంగా అనువదించవలసిన వాళ్ల పరిపాలకులు గనుక, పొరపొచ్చాలూ, అసంతృప్తీ, వచ్చాయి;- తెలంగాణా ఉద్యమం నడిచింది.

చర్వితచర్వణం చికాకు కలిగిస్తుంది;- ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే దేశానికి ప్రమాదం వాటిల్లదు;- చిన్న రాష్ట్రాలు చాలా ఉన్నాయి;- తొమ్మిది జిల్లాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని అభిలషిస్తే, కేంద్రప్రభుత్వం సమ్మతించడం మంచిది;- నిర్బంధ ఐకముత్యం అనర్థహేతువు;- సంవత్సరాల తరబడి దర్చలూ, బేరసారాలూ, మొత్తం రాష్ట్రాన్ని గాయపరుస్తాయి.

అది ఒక అంశం; లేదా మొదటి ప్రకరణం;- రెండవ అంశాన్ని తొమ్మిదిజిల్లాల తెలంగాణా జనావళి నిశితంగా ఆలోచించాలి;- మనదేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, "తెల్ల దొరల" స్థానంలో "నల్ల దొరలు" వచ్చారు;- అదేవిధంగా ప్రత్యేకరాష్ట్రం ఏర్పడి, అదే మనస్తత్వమూ, ప్రేరణలూ, కలిగిన రాజకీయ నాయకులు అధికారాన్ని చేబడితే చాలునా?- పదవుల పంపిణీలూ, ప్రభుత్వ యంత్రాంగంలో ఉద్యోగాలూ, వాటికోసమే ప్రత్యేక-తెలంగాణా ఏర్పడితే, కోటిన్నర జనావళి జీవనంలో మార్పురాదు.

ఆంధ్రప్రాంతానికి కూడా అదే సూత్రం వర్తిస్తుంది;— ఒక వంద పెత్తందారీ కుటుంబాలు 12ఆంధ్ర జిల్లాలను పరిపాలిస్తాయి.

విభజన జరిగిన తరువాత, ఎటువంటి తెలంగాణా కావాలి;- ఎలాంటి నాయకత్వం అభ్యుదయాన్ని సాధించగలదు?- అది ప్రముఖాతి ప్రముఖాంశం;-12 ఆంధ్రజిల్లాలుకూడా అదే సమస్యను ఎదుర్కొంటాయి.

నిజానికి సరియైన నాయకత్వం నేటి జాతీయ సమస్య;- దేశాన్ని 18 రాష్ట్రాలుగా విభజన చేసినా, యాభై రాష్ట్రాలుగా భాగించినా, ప్రజాస్వామ్యానికి చెక్కుచెదరని ప్రాతిపదిక ఏర్పడితే, సంప్రదాయాలు స్థిరపడితే, అంతా సజావుగా సాగిపోయేది.

మూలసమస్యలు అవకాశవాదమూ, నీతిబాహ్య రాజకీయాలూ;- వాటిని ప్రాక్షాళితం చేసే నాయకత్వం దేశంలో యివాళ ఎక్కడా లేదు.

పశ్చిమ బెంగాల్ విషాదాన్ని తీసుకుందాము;-కేంద్ర ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్న దేశప్రజలేగాక, విదేశాల పరిపాలకులుకూడా ఆశ్చర్యపడే స్థితిని దాటి, విశ్వాసంకోల్పోయిన స్థితికి వస్తున్నారు;- రోజూ హత్యలు;- సాయుధ సంఘర్షణలు; యూనివర్శిటీ ఆవరణలోకూడా భద్రతలేదు; జాదవ్‌పూర్ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ గోపాల్‌సెన్‌గారిని, విద్యాలయం ఆవరణలో, ఉదయం "ఎవరో" హత్యచేశారు: హత్యజరిగిన రెండుగంటల అనంతరంగాని పోలీసులకు సమాచారం అందలేదు;- దారుణహత్య;- రాష్ట్రపతి, ప్రధాని కనీసం సానుభూతి సందేశాన్ని పంపారో లేదో తెలియదు;- అరాచకం మధ్య బెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికలు జరగబోతున్నాయి.

రానున్న ఎన్నికలు రాజకీయ నాయకులకు పరీక్ష కాదు;— వోటర్లకు అగ్ని పరీక్ష:— అవకాశవాద నాయకుల బారినుండి దేశాన్ని రక్షించవలసిన పవిత్ర కర్తవ్యాన్ని వోటర్లు నిర్వహించాలి:— తప్పదు.

ఈసారి ఎన్నికలలో కె. ఎల్. రావుకు పోటీ

మితవాద కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం

విజయవాడ జనవరి 5 (యు. ఎన్. ఐ)

లోక్‌సభ ఎన్నికలలో విజయవాడ నియోజక వర్గం నుండి కేంద్ర మంత్రి శ్రీ కె. ఎల్. రావుకు తమ పార్టీ పోటీ పెడ్తుందని మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వర రావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ కె. ఎల్. రావు గత ఎన్నికలలో ఏక గ్రీవంగా ఎన్నికైనారు.

సెలక్షన్ గ్రేడు ఉపాధ్యాయుల ప్రమోషన్‌కై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 5

280 రూపాయల నుండి 480 రూపాయల వరకు గల స్కేలులో పనిచేస్తున్న సెలక్షన్ గేడు ఉపాధ్యాయులను ఒకటవ గ్రేడు ఉపాధ్యాయులుగా స్థాయి పెంచాలని కోరుతూ ఒకటవ గ్రేడు ఉపాధ్యాయుల సంఘం సభినిధివర్గం రాష్ట్రవిద్యాశాఖాధికారికి విజ్ఞప్తి చేశారు.

ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల స్థాయిని పెంచిన దృష్ట్యా వైగ్రేడులో పనిచేస్తున్న వారికి ప్రమోషన్ ఇవ్వాలని వీరు కోరారు.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీ రజ్జులాల్, శ్రీ చంద్రశేఖరన్, శ్రీ నుబ్బరాయుడు, శ్రీమతి రాజమ్మ ఉన్నారు.

60 లోక్‌సభ స్థానాలకు హిందూ మహాసభ పోటీ

అహ్మదాబాద్, జనవరి 5 (పి. టి. ఐ)

లోక్‌సభకు జరిగే అర్థాంతర ఎన్నికలో తమ పార్టీ మొత్తం 60 స్థానాలకు పోటీ చేస్తుందని అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ బిజ్‌నారాయణ్ బ్రిజేశ్ నేడు ఇక్కడ తెలిపారు.

గుజరాత్‌లో ఐదు స్థానాలకు పోటీచేస్తున్నట్టు ఆయన చెప్పారు.

గ్రంథాలయశాస్త్రం కోర్సు సర్టిఫికేట్ల 17న పంపిణీ

హైదరాబాద్, జనవరి 5

పౌరగ్రంథాలయసంఘం నిర్వహించిన గ్రంథాలయ శాస్త్రకోర్సులో శిక్షణపొందిన వారికి ఈనెల 17వతేదీన యోగ్యతా పత్రాలు బహూకరిస్తారు.

వివరాలు నగరంలో బాదర్‌టాట్‌లో గల హైదర్ నర్సుక్యాలేజింగ్ లైబ్రరీలో తెలుసుకోవచ్చు.

స్వదేశీ యంత్ర పరికరాలను వాడాలని సలహా

హైదరాబాద్, జనవరి 5

మనదేశంలో లభ్యమయ్యే యంత్ర పరికరాలను ఉపయోగించుకోవాలని విదేశీ తయారీ యంత్రసామగ్రికై పట్టుబట్టరాదని పరిశ్రమలు దిగుమతుల ప్రధాన కంట్రోలర్ శ్రీ టి. రెడ్డి నేడు పారిశ్రామిక సంస్థలకు సలహా ఇచ్చారు.

ఎగుమతులు దిగుమతుల నిబంధనల సడలింపు విషయమై ఆయన కేంద్రం మార్పులకు అతీతమైన విధానాన్ని అనుసరింపరాదని రెడ్డి అభిప్రాయపడినారు. ఏదైనా ఒక పరిశ్రమకు లేక వ్యాపారానికి ప్రభుత్వం అనుసరించే విధానం నష్టకారిగా ఉండేపక్షంలో ప్రభుత్వం ఆ విధానాన్ని లేక నిబంధనలను సవరించుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఒరిస్సా ప్రభుత్వం నుండి జనకాంగ్రెస్ నిష్క్రమణ

విధానసభ రద్దువిషయమై త్వరలోనిర్ణయంవెల్లడి

భువనేశ్వర్, జనవరి 5 (యు.ఎన్.ఐ)

స్వతంత్రపార్టీ నాయకత్వంలోకల మిశ్రమ మంత్రివర్గం నుండి జనకాంగ్రెస్ వైదొలగ నిర్ణయించుకున్నందున ఒరిస్సా విధానసభను రద్దుచేసే విషయమై ప్రతిపక్షాలతో ముఖ్యమంత్రి ఆర్.ఎన్. సింగ్ దేవ్ సంప్రదించుతున్నారు.

నేటి ఉదయం జనకాంగ్రెస్ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జరిపి మంత్రివర్గం నుండి వైదొలగడానికి నిర్ణయించింది. ఉపముఖ్యమంత్రి జనకాంగ్రెస్ అధ్యక్షులైన పవిత్రమోహన్ ప్రధాన్ పార్టీ నిర్ణయాన్ని ముఖ్యమంత్రికిగవర్నర్ ఎన్.ఎన్ అన్సారీకి తెలియచేశారు.

జనకాంగ్రెస్ ఒరిస్సా విధానసభ రద్దును కోరుతున్నదని లోక్‌సభ ఎన్నికలతోపాటు ఒరిస్సా విధానసభకు కూడా ఎన్నికలను జరిపించాలని ప్రధాన్ రాష్ట్రగవర్నర్‌కు తెలిపారు. ఒరిస్సావిధాన సభను రద్దుచేసే విషయమై కొద్దిరోజులలో తమ నిర్ణయాన్ని వెల్లడిచేస్తామని ముఖ్యమంత్రి సింగ్‌దేవ్ పత్రికలవారికి తెలియచేశారు విధానసభ సమావేశాన్ని జరిపి తమ పార్టీకగల బలాన్ని నిరూపించుకొనదలుస్తున్నామని ఆయన అన్నారు ఏదో కొంతమంది తమ సహకారాన్ని ఉపసంహరించుకొన్నంత మాత్రాన లేక తమ పార్టీకగల అధికారంలో ఉండే హక్కును ప్రశ్నించినంత మాత్రాన విధానసభ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి తాము వెనుకాడ బోవడంలేదని శ్రీ సింగ్ దేవ్ స్పష్టం చేశారు

ఒరిస్సా విధానసభను రద్దు చేసే అంశాన్ని రేపుమంత్రివర్గం పరిశీలిస్తుంది. తాము త్వరపడి ఎట్టి నిర్ణయాలకు రాదలచడం లేదని ఒరిస్సా ముఖ్యమంత్రి అన్నారు. సంయుక్తపార్టీ నాయకునిగా తమను ఎన్నుకొన్నారని తాము ఇంకా నాయకునిగా ఉన్నామనిఆయనఅన్నారు.

విధానసభను రద్దుచేసే ప్రతిపాదనపై ఇప్పటివరకు ముఖ్యమంత్రి ప్రతిపక్షానాయకుడు గంగాధర మహాపాత్రతోను, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు రవీంద్రమోహన్‌తోను సంప్రతించారు రవీంద్రమోహన్ దాస్ విధానసభరద్దుకు అనుకూల్యాన్ని వ్యక్తంచేశారని, మహాపాత్ర మాత్రం ఈ విషయమై తమపార్టి అభిప్రాయాన్ని తెలియచేయడానికి కొంతవ్యవధికావాలని కోరారని తెలుస్తున్నది.

గవర్నర్‌తో సంప్రతింపులు

ఒరిస్సా ముఖ్యమంత్రి ఆర్. ఎన్. సింగ్ దేవ్ నేటి ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎన్. ఎన్. అన్సారీతో సంప్రతించారు. జనకాంగ్రెస్ మద్దతు ఉపసంహరణ వల్ల ఏర్పడిన తాజా రాజకీయ పరిణామాలను 45 నిముషాలసేపు వీరు చర్చించారు గవర్నర్ ఆహ్వానంపై వీరి చర్చలలో ఉపముఖ్యమంత్రి పవిత్ర మోహన్ ప్రధాన్‌కూడా పాల్గొన్నారు.

ఒరిస్సాలో స్వతంత్ర - జనకాంగ్రెస్ మిశ్రమ మంత్రివర్గం 46 మాసాలపాటు కొనసాగింది.

ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు ప్రతిపాదన

ఉత్కళ కాంగ్రెస్ నాయకుడు గంగాధర మహాపాత్ర నేడు రాష్ట్ర గవర్నర్ అన్సారీని కలుసుకొని ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని తమ పార్టీ ఏర్పాటు చేయగలదని తెలిపారు. ఇతర పార్టీల మద్దతును సంపాదించుకొనడానికై ఆయన గవర్నర్‌ను గురువారం వరకు వ్యవధిని కోరారు. 140 స్థానాలుకల ఒరిస్సా విధాన సభలో ఉత్కళ కాంగ్రెస్ సంఖ్య బలం 24 మాత్రమే.

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి హరేకృష్ణ మహతాబ్ శనివారం రాష్ట్రగవర్నర్‌ను కలుసుకొని సంప్రతించారు.

రాజీనామాల సమర్పణ

జనకాంగ్రెస్ నాయకుడు ప్రధాన్,తమ పార్టీ మంత్రులు ఐదుగురు (ఉప మంత్రి ఒకరు) రాజీనామా లేఖలను ముఖ్యమంత్రి ఆర్. ఎన్. సింగ్ దేవ్‌కు అంద చేశారు. రాజీనామాలను అందచేసినవారిపేర్లనురేంద్రనాథ్ పట్నాయక్ (రెవిన్యూ) శంతనకుమారదాస్ (ఎక్సైజు) నిత్యానంద మహాపాత్ర (సాంస్కృతిక వ్యవహారాలు) ఉపమంత్రిహిమాంశుశేఖర్‌పాధి. వస్తుతం రాజధానిలో లేని మరొక జనకాంగ్రెస్ మంత్రి ఎం. ఎం. టుడు రాజీనామాను అందచేయలేదు.

చెన్నారెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఆనవాలును ఆమోదించి ఎన్నికలలో మెజారిటీ రాని పక్షంలో నమితినే మూసివేయగలమని డాక్టర్ చెన్నారెడ్డిఅన్నారు

ఎన్నికల అనంతరం శ్రీమతి ఇందిరాగాంధీ తిరిగి అధికారంలోకి రానిపక్షంలో కాంగ్రెస్ తీర్మానానికి విలువ ఏమిటవి ప్రశ్నించగా దేశంలోని ప్రధానమైన రాజకీయ పార్టీయే అందగా ఉండటంవల్ల మా సమస్య తేలికై పోతుంది అని చెన్నారెడ్డి సమాధానం చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో నేటి ఉదయం టెలిఫోన్‌లో మాట్లాడి సమితి కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని గూర్చి తెలియ చేసానని ఆయన చెప్పారు.

ప్రధాని ఆహ్వానించిన పక్షంలో ఢిల్లీ వెళ్ళి చర్చలు కొనసాగించ గలనని అయితే ఇంతవరకు అట్టి ఆహ్వానమేదీ రాలేదని ఆయన అన్నారు.

సమితి తీర్మానంలో ఉన్నవి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలేనని అందువల్ల చర్చలకు ఇంకా అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

ఇతర పార్టీల సభ్యులు

ప్రజాసమితిని రాజకీయ పార్టీగా ప్రకటించడంవల్ల ఇతర పార్టీల సభ్యులకు ఇందులో స్థానం ఉండదని, ద్వంద్వ సభ్యత్వానికి ఆస్కారంలేదని, అధికార కాంగ్రెస్ సభ్యులకు కూడా ఇదే వర్తిస్తుందని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

అర్థాంతర ఎన్నికలలో సమితి సభ్యులందరికీ ఒకే ఎన్నికల చిహ్నం లభించాలంటే ప్రజాసమితి రాజకీయ పార్టీగా మార్చడం అవసరమని, అందువల్లనే సమితి యీ నిర్ణయం గైకొన్నదని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

"తెలంగాణను అమ్మివేస్తున్నారని" తనపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెబుతూ. తెలంగాణా సమస్యను సూత్రప్రాయంగా అంగీకరించారని, అనుసరించవలసిన పద్ధతులు వివరాలను గూర్చి మాత్రమే చర్చించ వలసి ఉన్నదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో ప్రత్తి సేద్యాన్ని పెంచడానికి తక్షణ కార్యక్రమం ప్రతిపాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 5

చేక్కర్ ఫ్యాక్టరీలు ఉన్నస్థలాలలో చెరకు సాగుద్వారా పోత్సహించిన విధంగానే జొన్నమిల్లులు, నూలుమిల్లులు ఉన్న స్థలాలలో ప్రత్తి సేద్యాన్ని విస్తృత పరచడానికి తక్షణ కార్యక్రమాన్ని చేపట్టడానికి అవిధంగా ముమ్మందు మిల్లులకు ప్రత్తి సరఫరాను విచ్ఛిన్నంగా అంద చేయడానికి రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది. నిన్న జరిగిన ప్రత్తి, చేనేత పరిశ్రమల ప్రతినిధుల సమావేశంలో ఇట్టి ప్రతిపాదనను ప్రభుత్వం చేసింది,

ప్రభుత్వపు ఇతర శాఖలతో సంప్రతించిన మీదట ఈ తక్షణ కార్యక్రమాన్ని నికరపరచి అమలు పరచదలుస్తున్నట్టు నేడు ప్రతికా ప్రతినిధులకు జౌళి, చేనేత సహకారచక్కెరఫ్యాక్టరీలశాఖమంత్రిశ్రీ ఎ భగవంతరావు తెలిపారు

నిన్నటి సమావేశంలో ప్రత్తిసేద్యానికి, నూలు ఉత్పత్తికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ఇవ్వాలని, ప్రత్తి నూలుకు గరిష్ట ధరలను నిర్ణయించాలని, కొన్ని సందర్భాలలో ప్రభుత్వం ప్రత్తిని నూలును సేకరించాలని, ఈ రెంటిపై అమ్మకం పన్నును, ఎక్సైజుపన్నును రద్దుచేయాలని సలహాలు వచ్చాయి. ఈ సలహాలలో చాలా భాగం కేంద్రం పరిశీలించవలసినట్టివి కావున వానిని కేంద్రప్రభుత్వానికి పంపుతున్నామని శ్రీ భగవంతరావు తెలిపారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది లక్షల ఎకరాలలో ప్రత్తిని పండించుతున్నారు. సాలీనా మన రాష్ట్రంలో ఒక లక్షా ఏబదివేల బేళ్ళప్రత్తి పండుతున్నది. ప్రత్తిఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్వయం సమృద్ధిని సాధించడానికి మరొక ఆరు లక్షల ఎకరాలలో ప్రత్తిని పండించవలసి ఉంటుంది.

ప్రత్తి. చేనేతపరిశ్రమల ప్రతినిధులు ప్రత్తి ధర పెరుగడం, ప్రత్తికొరత ఏర్పడటంపై తమ ఆందోళనను వ్యక్తం చేశారు, ప్రత్తిధర బేలుకు వెయ్యి నుండి 15 వందల రూపాయలకు పెరుగడంతో రాష్ట్రంలోని జౌళిమిల్లులు, నూలు మిల్లులలో ఉత్పత్తి దెబ్బతిన్నది. ప్రత్తి కొరత కారణంగా గుంతకల్లులోని ఆంధ్ర సహకార నూలుమిల్లును మూసివేశారు.

ఈ నెల 19న హైదరాబాద్‌లో జరుగవలసిన నాలుగు దక్షిణాది రాష్ట్రాలయిన తమిళనాడు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ ప్రభుత్వాలలోని జౌళిమిల్లుల శాఖలను నిర్వహించే మంత్రుల సమావేశం లోక్‌సభకు జరుగవలసిన అర్థాంతర ఎన్నికల దృష్ట్యా వాయిదాపడినది.

ప్రతి పరిశ్రమను జాతీయం చేయాలని సిరిసిల్ల చేనేత కార్మికులు, వర్తకుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జనవరి 5

దాదాపు ఐదువేల మంది చేనేత వర్తకులు, చేనేత కార్మికులు, చేనేత సంఘ కార్యకర్తలు గతనెల 28వ తేదీన సిరిసిల్ల పట్టణంలో నూలుధర హెచ్చింపువల్ల నిరసనగా హర్తాళ్ళు, ఊరేగింపులు జరిపారు.

ప్రతిపరిశ్రమను జాతీయం చేయాలి, బ్యాంక్‌లలో నిల్వఉన్న నూలునరకులను వంపిణీ చేయాలి. నూలు ధరలను తగ్గించాలి, చేనేత కార్మికులకు గృహ వసతి కల్పించాలి అనేనినాదాలతో ప్రదర్శనలు జరిపారు.

ఊరేగింపునకు చేనేతవస్త్ర వ్యాపార సంఘ అధ్యక్షుడు శ్రీ రుద్ర శంకరయ్య, సర్పంచ్ శ్రీ గుజ్జె రాజయ్య చేనేత సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ కురికాల్ల రాజారాం, చేనేత వస్త్రోత్పత్తి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు చేరాల రాజేశం కొండా శంకరయ్య ప్రభృతులు నాయకత్వం వహించారు.

ఆ రోజు చేనేతమిల్లులు, చేనేత వస్త్ర విక్రయశాలలను అన్నింటినిమూసివేశారు.

ఆ తర్వాత ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిరిసిల్ల నియోజకవర్గ మాజీశాసన సభ్యులు శ్రీ జె. సర్పింగరావు ప్రసంగిస్తూ చేనేత వస్త్రోత్పత్తిదారులు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్నఇబ్బందులను ప్రభుత్వం సానుభూతితో పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు

చేనేత వస్త్రోత్పత్తి సంఘం కార్యదర్శి శ్రీ కొండాశంకరయ్య ఈ సందర్భంలో ప్రసంగిస్తూ చుట్టుపట్ల దాదాపు 8 వేల మంది చేనేత కార్మికులున్నారని. వారికి గృహవసతి లేదని ప్రభుత్వం వారికి గృహవసతి కల్పించాలని కోరారు.

నూలుధరలను పెంచడం ఆయన తీవ్రంగా విమర్శిస్తూ ఇందు వలన ప్రతి చీరకు 8 రూపాయలు ధర ఎక్కువ అవుతుందని తమ ప్రాంతంలో ప్రతిరోజూ దాదాపు ఎనిమిది వేల చీరెలు తయారైతున్నాయనీ, ఇందువలన ప్రతిరోజూ 24 వేల రూపాయలు నష్టం వస్తుందనీ ఇలా ఎంతో మంది చేనేత స్త్రోత్పత్తి దారులు నష్టపడుతున్నారనీ, ప్రభుత్వమే ఈ విషయంలో జోక్యం చేసుకుని ప్రతి వ్యాపారాన్ని జాతీయం చేయాలనీ, నూలుధరలు తగ్గించాలని ఆయన వివరించారు.

చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ గంగారం, చేనేత కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ పెంటప్ప ప్రభృతులు ప్రసంగించారు.

అనంతరం సిరిసిల్ల తహసీల్దార్ శ్రీ సి. సుదర్శన్‌రావుకు తమకోర్కెలనువివరిస్తూ ప్రభుత్వానికి ఒకవిజ్ఞాపన పత్రాన్నిఅంద చేసారు

రామదాసమూర్తికి భాసాస్మారక బహుమతి

హైదరాబాద్, జనవరి 5

ఈ సంవత్సరం భాసా సుబ్బారావు స్మారక బహుమతిని ఉస్మానియా విశ్వవిద్యాలయ జర్నలిజం విద్యార్థి శ్రీ రామదాసమూర్తికి లభించినది. ఆయన టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండుస్థాన్ టైమ్స్, దక్కన్ క్రానికల్ పత్రికలకు వ్యాసాలు వ్రాసారు.

రేపుజరిగే జర్నలిజం వార్షికోత్సవంలో ఆ విద్యార్థికి బహుమతి అందజేస్తారు.

భామ్సన్ సంస్థ నలహాదారు బ్రియాన్ నికొల్స్ ఈ సమావర్తనోత్సవంలోఉపన్యసిస్తారు.



టైపురైటింగ్ పరీక్షల వాయిదాకై విజ్ఞప్తి

ఆర్యా,

ఈనెల 18వ తేదీ నుండి టెక్నికల్ బోర్డు వారు టైపు రైటింగ్ పరీక్షలు నిర్వహించడానికి నిర్ణయించారు. కాని పి.యు.సి పరీక్షలు ఈనెల 28వ తేదీ వరకు జరుగుతాయి. చాలామంది విద్యార్థులు పి.యు.సి పరీక్షలు ఇస్తున్నారు. ఈ రెండు పరీక్షలకు హాజరు కావడానికి విద్యార్థులకు చాలా ఇబ్బంది లగిన వసతి సౌకర్యాలు ఉండవు

టెక్నికల్ బోర్డువారు విద్యార్థులఇబ్బందులను పరిశీలించి టైపురైటింగ్ పరీక్షల తేదీ పొడిగించవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

కె. మహేందర్‌నాథ్

హైదరాబాదు

* * *

కులాస్‌పూర్ గ్రామస్తుల ఇబ్బందులు

ఆర్యా,

నిజామాబాద్ పంచాయతి సమితిలోని కులాస్‌పూర్ గ్రామము పూర్తిగా వెనుకబడిన గ్రామాలలో ఒకటి. మూడు పంచవర్ష ప్రణాళికలు పూర్తిఅయినప్పటికి మా గ్రామము ఏ మాత్రము మార్పుచేయలేదు, "పంచాయతి రాజ్యం" రాకముందు ఎలా ఉన్నదో ఈనాటికి కూడా అలాగే ఉన్నది. ఇంతవరకు ఈ గ్రామంలో మంచినీటి బావి కూడా ఏర్పాటు చేయలేదు. మురికి కాలువలు సరిగా లేవు. వర్షాకాలంలో వీధుల వెంబడి ప్రవహించుటచే అచ్చటచ్చట మురికి కూపాలుగా తయారయి అంటు రోగాలకు అనుకూలంగా తయారవుతున్నాయి. ఈ గ్రామానికి ఏవైపు నుండి రోడ్లులేదు. ఇతర గ్రామాలకు వెళ్ళడానికి ప్రయాణీకులు 2 మైళ్ళ దూరంలో ఉన్న నర్సింగ్‌పల్లి గ్రామానికి చెరువు దాటి వెళ్ళాలి, వర్షాకాలంలో ఆ చెరువు వంతెన దాటడం చాలా కష్టం.

మూడువేలకు పైగా ప్రజలునివసిస్తున్న ఈ గ్రామానికి వైద్య సదుపాయంగాని, ఒక చిన్న పాఠశాల భవనముగాని నిర్మించలేదు. ఉపాధ్యాయులు కూడా సర

క్రీడాభూమి

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ :

క్వార్టర్ ఫైనల్స్‌లో తాతా స్పోర్ట్స్ క్లబ్‌పై తూర్పు బెంగాల్ గెలుపు

బొంబాయి, జనవరి 5 (పి.టి.ఐ)

ఇక్కడ జరుగుతున్న రోవర్స్ కప్ ఫుట్‌బాల్ పోటీల క్వార్టర్ ఫైనల్స్‌లో నేడు కలకత్తాకు చెందిన తూర్పు బెంగాల్ జట్టు బొంబాయి తాతా స్పోర్ట్స్ క్లబ్‌ను 1-0 గోలులతేడాతో ఓడించింది

తూర్పు బెంగాల్ జట్టు రోవర్స్ కప్ పోటీలలో నిరుటి విజేతలు.

ఆట రెండవ భాగం చివరలో ఎఫ్. చౌధురి ఈ గోలు సాధించాడు

మరో క్వార్టర్ ఫైనల్స్‌లో గోవాకు చెందిన డెంపో, బొంబాయికి చెందిన మహేంద్ర జట్లమధ్య పోటీలోగెలుపొందిన వారితో తూర్పు బెంగాల్ జట్టు సెమీఫైనల్స్ ఆడుతుంది.

నేడు జరిగిన మరొక క్వార్టర్ ఫైనల్స్‌లో గోవాకుచెందిన సాల్‌గోంకర్ స్పోర్ట్స్‌క్లబ్ నరిహద్దుభద్రతాదళం (జలంధర్) జట్టును 3-2 గోలుల తేడాతో ఓడించింది.

సాల్‌గోంకర్‌జట్టు ఈ మూడు గోలులను పెనాల్టీ కిక్‌లద్వారా సాధించింది.

ఈ రండు జట్లమధ్య రెండవసారి జరిగిన పోటీకూడా డ్రా అయినందువల్ల పెనాల్టీకిక్‌ల ద్వారా విజేతలను నిర్ణయించే పద్ధతి అవలంబించారు.

సాల్‌గోంకర్ జట్టు సెమీ ఫైనల్స్‌లో మోహన్ బగన్‌తో ఆడుతుంది.

తూర్పుబెంగాల్, తాతా క్లబ్‌జట్లమధ్య జరిగిన పోటీ చాలా తీవ్రంగా సాగింది.

ఆట మొత్తంమీద తూర్పుబెంగాల్ ఆధిక్యత వహించినప్పటికీ విజయం సాధించడానికి ఆ జట్టు ఎంతో పట్టుదలతో ఆడవలసి వచ్చింది.

ఎం.సి.సి. పై ఆస్ట్రేలియా జట్టు విజయం

మెల్బోర్న్ జనవరి, 5 (రాయిటర్)

ఆస్ట్రేలియా జట్టుకు ఎం.సి.సి.కి మధ్య ఇక్కడ జరిగిన ఒక రోజు క్రికెట్‌పోటీలో ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

వర్షంవల్ల ఈ రెండు జట్ల మధ్య మూడవ టెస్ట్ రద్దు అయిన కారణంగా ఒక రోజు పోటీ ఏర్పాటు చేసారు.

ఎం. సి. సి. జట్టు మొదట బ్యాటింగ్ ప్రారంభించి 46 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. అయితే మిగతా బ్యాట్‌మన్ విజృంభించి స్కోరును 190 వర్సకెంచి ఆలౌట్ అయ్యారు.

ఆస్ట్రేలియా జట్టు ఆ తరువాత బ్యాటింగ్ ప్రారంభించి ఐదు వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసారు.

టేబుల్ టెన్నిస్ మూడవ టెస్ట్‌లో ఇండియా విజయం

అహమదాబాద్, జనవరి 5 (పి.టి.ఐ)

భారత-జపాన్ దేశాలమధ్య నేడు జరిగిన టేబుల్ టెన్నిస్ మూడవ టెస్టు పోటీలో భారతదేశం 5-4 మ్యాచల తేడాతో గెలుపొందింది.

జపాన్ ఆటగాడు నిషి అనారోగ్యం వల్ల తాను ఆడిన మూడు మ్యాచీలలోను కూడా ఓడిపోయాడు.

డురాండ్‌కప్ పోటీల్లో మహమ్మడన్ స్పోర్టింగ్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌చేరిక

న్యూఢిల్లీ, జనవరి 5 (పి.టి.ఐ)

డురాండ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలలో మహమ్మడన్ స్పోర్టింగ్ (కలకత్తా) ఢిల్లీకి చెందిన ప్రెసిడెంట్స్ ఎస్టేట్ జట్టును 5-0 గోలుల తేడాతో ఓడించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రవేశించింది.

ఆట విరామసమయానికి మహ్మడన్ స్పోర్టింగ్ 3-0 గోలుల ఆధిక్యతతో ఉంది.

మరో మూడు సార్లు గోలుచేసే అవకాశాలను ఈ జట్టు కోల్పోయింది.

ప్రెసిడెంట్స్ ఎస్టేట్ జట్టును మహమ్మడన్ స్పోర్టింగ్ గోలుపై రెండుసార్లు దాడి చేసినప్పటికి ఫలితం లేకపోయింది.

యువజనోత్సవాల సందర్భంగా రేపు నుండి క్రికెట్ టోర్నమెంట్స్

హైదరాబాద్, జనవరి 5

నాల్గవ వార్షిక యువజనోత్సవాల సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన ఈ నెల 7 నుండి గగన్ మహల్ గ్రౌండ్స్‌లో ఠాకూర్ హరిప్రసాద్ క్రికెట్ టోర్నమెంట్సు నిర్వహిస్తారు.

గాంధీభవన్‌లోని యువజనోత్సవాల కమిటీ కార్యాలయంలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 గంటల మధ్య వివరాలు తెలుసుకోవచ్చు.

పోయినయౌవనము సమకూర్చుకొనండి

పురుష వ్యాధులకు : బలము ఉత్సాహము యౌవనము పొందుటకు

స్త్రీల వ్యాధులకు : బహిష్టు సంబంధమైన కూంతో సంవత్సరముల కొంది మాతృత్వము ధరించక అంటువ్యాధులే కాక గర్భస్థ వ్యాధులకు చికిత్సచేయబడును కావున మీరు నివారణ కొరకుగాను న్యాయంగా డా॥ చౌధరి (గవర్నమెంటు రిజిష్టర్డు) గారిని ఉదయం గం. 9 నుండి మ॥ 1-00 సా॥ 4-00 నుండి 8-00 గంటలవరకు సంప్రదించండి. అది వారంకూడా తెరచియుండును.

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్ టాకీసు ఎదుట, అంబాగ్‌రోడ్, హైదరాబాద్.

ఇండియన్ ప్లైవుడ్ ప్రొడక్ట్స్ ప్రదర్శన

మరియు

సాంకేతిక ప్రదర్శన

ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా)

(పరీక్ష హాలులో)

బైరతాబాదు, హైద్రాబాదు-4

5 నుండి 8 జనవరి 1971

రోజు: సా. 5-30 గం. నుండి

రా. 8-30 గం. వరకు



నిర్వాహకులు:

ది ఇండియన్ ప్లైవుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని లిమిటెడ్ బొంబాయి.

మద్రాసు కార్యాలయం: అక్బర్‌హౌస్, రెండవఅంతస్తు 151, బ్రాడ్వే, మద్రాసు-1 ఫోన్: 22180

పై చిత్రం: ఇండియన్ ప్లయ్‌వుడ్ కంపెనీ (బొంబాయి) సేల్స్ మేనేజర్ శ్రీ పి. కె. పట్నాయక్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ హాలులో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం.

క్రింది చిత్రం: ప్లయ్‌వుడ్‌ను ఎలా ఉపయోగించాలో తెలియజేసే ప్రదర్శన.

ప్రజాసమితిని రాజకీయ పార్టీగా మార్చడంతో ఇతరపక్షాలకు ఉదాసీన

అధికార కాంగ్రెసేతర పార్టీలమధ్య ఎన్నికల అవగాహనకు యత్నాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5

ప్రజాసమితిని రాజకీయ పార్టీగా మార్చడంతో తెలంగాణా ప్రాంతంలోని అధికార కాంగ్రెసేతర పార్టీలు తమ మధ్య పరస్పర అవగాహన కుదుర్చుకొని ఎన్నికలలో పోటీచేసే విషయమై గల అవకాశాలను గురించి పరిశీలిస్తున్నవి.

ప్రజాసమితి రాజకీయపక్షంగా రూపొందిన దృష్ట్యా దానిలో గల సభ్యులకు రెండు సిద్ధాంతాలుండే వీలులేదని సమితి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి నేడు విలేకరుల సమావేశంలో స్పష్టం చేసారు.

వాస్తవానికి గత రాత్రి ప్రజాసమితి కార్యవర్గం ఆమోదించిన తీర్మానం దృష్ట్యానే ఇతర రాజకీయ పక్షాలకు చెందిన ప్రజాసమితి నాయకులకు శ్రీ చెన్నారెడ్డి నోటీసులు పంపారు.

ఈ నిర్ణయం మూలంగా ప్రజాసమితి కార్యవర్గ సభ్యులైన ఎస్. ఎస్. పి. రాష్ట్రశాఖ కార్యవర్గ సభ్యులు శ్రీ సత్యనారాయణరెడ్డి, ఎస్. ఎస్. పి. పార్లమెంటరీబోర్డు సభ్యుడు శ్రీ బద్రీవిశాల్ పిట్టి, రిపబ్లికనపార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఈశ్వరీబాయి, ఇంకా ఇతరుల సభ్యత్వాలు రద్దయిపోయినవి.

సమితి నిర్ణయం దృష్ట్యా, తెలంగాణా ప్రాంతంలోని ఆర్. పి. ఐ. ఎస్. ఎస్. పి. స్వతంత్ర, జనసంఘ్ ప్రతిపక్ష కాంగ్రెస్‌లమధ్య ఎన్నికలలో అవగాహన కుదుర్చుకునే అవకాశాల గురించి శ్రీమతి ఈశ్వరీబాయి సూచించారు.

తెలంగాణా ప్రాంతంలో అధికార కాంగ్రెస్ బలాన్ని తుడిచిపెట్టి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు ప్రజాసమితిలోని రిపబ్లికన్ పార్టీ, ఎస్.ఎస్.పి. ఇంకా అభిప్రాయసామ్యంగల ఇతర సభ్యులు కృతనిశ్చయులై పట్టుదల చూపినప్పటికీ, ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించేందుకు ప్రధాని సూత్రప్రాయంగా అంగీకరించిన పక్షంలో అధికారకాంగ్రెస్‌తో చేరిపోవడానికి ప్రజాసమితిలోని ఇతర సభ్యులు నిర్ణయించారని శ్రీమతి ఈశ్వరీబాయి నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

అందువల్ల ప్రజాసమితితో తమ సంబంధాలు ఇక కొనసాగబోవనీ, ఈ పరిస్థితిలో తెలంగాణా ప్రాంతంలో సిద్ధాంత సామ్యం గల ఇతర పార్టీలతో ఎన్నికల అవగాహన కుదుర్చుకోవడం అవసరమైనదని ఆమె ప్రకటించారు.

లైసెన్సుల పద్ధతిలో మన దేశంతో నేపాల్ వాణిజ్యం

ఖాట్మండు, జనవరి 5 (పి. టి. ఐ)

భారత-నేపాల్ దేశాలమధ్య ఇకనుండి వాణిజ్యాన్ని లైసెన్సులద్వారా క్రమబద్ధం చేయదలచినట్టు నేపాల్ వాణిజ్య పరిశ్రమలమంత్రి నవరాజ్ సుబేది తెలిపారు.

డిసెంబర్ 31వ తేదీనుండి భారత ప్రభుత్వం ఏకపక్షంగా నేపాల్‌కు కల్పించిన వాణిజ్య రవాణా సౌకర్యాలపైఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. నేపాల్ ప్రభుత్వం 1960లో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని మరొక సంవత్సరానికి పొడిగించాలని కోరిందని కాని భారత ప్రభుత్వం ఈ విషయమై తన అంగీకారాన్ని తెలుప లేదని సుబేది అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో వేరుతేదీలలో పోలింగ్‌కు నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 5 (పి. టి. ఐ)

దేశంలోని మిగతా ప్రాంతాలతో పాటు కాకుండా పశ్చిమబెంగాల్ నుండి లోక్‌సభకు రాష్ట్ర విధానసభకు కలిపి వేరు తేదీలలో ఒకేమారు ఎన్నికలు జరుగుతాయి. దేశమంతటా ఫిబ్రవరి 26 నుండి మార్చి 4 వరకు ఎన్నికలు జరుగుతాయి. పశ్చిమబెంగాల్‌లో ఈ తేదీలలో కాక మార్చినెలలోనే వేరు తేదీలలో ఎన్నికలను జరుపమని ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను కోరుతుంది ఎన్నికల సమయంలో తగినంతగా రక్షణ ఏర్పాట్లను చేయవలసి ఉన్నందున పోలింగ్‌ను ప్రత్యేక తేదీలలో నిర్వహించవలసిన అవసరం కలదని కేంద్ర ప్రభుత్వం భావించుతున్నది.

హిమాచల్ ప్రదేశ్‌కు పూర్తి రాష్ట్ర ప్రతిపత్తి

న్యూఢిల్లీ, జనవరి 5 (యు.ఎన్.ఐ)

జనవరి 26 రిపబ్లిక్‌దినం నుండి హిమాచల్‌ప్రదేశ్‌కు పూర్తి రాష్ట్ర ప్రతిపత్తి లభించుతుంది.

లోక్‌సభకు హైదరాబాద్ జిల్లా నియోజకవర్గంనుండి వందేమాతరం పోటీ

తాండూరు, జనవరి 5

పార్లమెంటుకుజరిగే అర్ధాంతర ఎన్నికలలో హైదరాబాద్‌జిల్లా నియోజకవర్గం నుండి శ్రీవందేమాతరం రామచంద్రరావు పోటీ చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఆయన ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తారు.

గుంతకల్లు సహకార నూలు మిల్లులో లే ఆఫ్

గుంతకల్లు, జనవరి 5

గుంతకల్లులో గతనెల 26వ తేదీనుంచి సహకార నూలుమిల్లు, దూది లేనందున, నిలుపుదల చేసారు. మిల్లులో దాదాపు 1300 కార్మికులు పనిచేస్తున్నారు. దాదాపు 500 మంది 600 కార్మికులకు "లే ఆఫ్" ఇస్తున్నారు. మొత్తము కార్మికులందరికిని "లే ఆఫ్" ఇవ్వనందున కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

వివాహం

హైదరాబాద్, జనవరి 5

సిండికేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ వి. ఎన్. వర్కల్ పుత్రిక చి॥సౌ॥ నిర్మలకు, చి॥ పి. జి. కె. షినాయ్‌కి వివాహం జరిగిన సందర్భంగా శ్రీ వర్కల్ నేడు ద్వారకా హోటల్‌లో విందు చేసారు.

కొండాలక్ష్మణ్ విమర్శ

(1 వ పేజీ తరువాయి)

వారు ఎంతతో కృషి చేసారనీ ఎన్నో త్యాగాలు చేసారనీ, లక్ష్య సాధన కోసం ఇంకా ఎన్ని త్యాగాలు చేయవలసి వచ్చినా వెనుకాడరనీ అయితే అటువంటి వారు తమ పార్టీ అయిన కాంగ్రెస్‌వల్ల కూడా విధేయులేనని ఆయన స్పష్టం చేసారు.

తెలంగాణా ప్రజాసమితి నాయకత్వం నిజాయితీ పరులైన ప్రత్యేక రాష్ట్రవాదులపై చేసిన నవాలును ఎదుర్కొనేందుకు తెలంగాణాలోని కాంగ్రెస్‌పార్టీకి చెందిన ప్రత్యేక రాష్ట్రవాదులు, కాంగ్రెస్ అభిమానులు, ఆ సిద్ధాంతాలలో నమ్మకమున్నవారు అందరూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణా కాంగ్రెస్‌లో చేరవలసినవస్తే శ్రీ కొండా లక్ష్మణ్ విజ్ఞప్తి చేసారు.

తెలంగాణా కాంగ్రెస్‌లో చేరడంద్వారా రాష్ట్రంలో రాజకీయ అస్థిరత్వాన్ని పోగొట్టి పలిసినదనీ కూడా ఆయననూచించారు.

శ్రీ చెన్నారెడ్డి తాను రాజమండ్రి జేలులో ఉన్నరోజుల్లోనే ప్రజాసమితిని రాజకీయ పార్టీగా మార్చాలని పథకం వేసుకున్నారనీ, అప్పటినుండీఆయన క్రమంగా ఆ పథకాన్ని అమలు జరుపుతూ ఎన్నికల సమయం అనన్నంకాగానే ప్రజాసమితిని రాజకీయ పార్టీగా మార్చారని శ్రీ కొండా లక్ష్మణ్ ఆరోపించారు.

క్రమంగా తన పథకాన్ని అమలు జరుపుతూ వస్తున్న శ్రీ చెన్నారెడ్డి, సమితి కార్యవర్గ సభ్యుల ఆసరాతో భైరతాబాద్ ఎన్నికలలో తన అనుయాయునికి స్థానం కల్పించారనీ, అదే విధంగా సిద్ధిపేట ఉపఎన్నిక సమయంలోను వ్యవహరించారని శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

తన పార్టీ 14 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టుందని ప్రకటిస్తూ, ఈ సర్దుబాటును వరిశీలించి ప్రజలు తమ పార్టీకు సహకారాలందించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

ఎస్. ఎస్. పి నాయకుని ప్రకటన

ప్రజాసమితిని రాజకీయ పార్టీగామార్చడం ద్వారా ప్రత్యేకరాష్ట్రంకోసం ఎన్నో త్యాగాలు చేసిన ఇతరులకు శ్రీమతి ఇందిరాగాంధీ అనుకూలవర్గం ద్రోహం తలపెట్టినదని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ మాధవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణాకు అనూచానంగా ద్రోహం చేస్తున్న వారినేగాక, తెలంగాణా రాష్ట్రాన్ని స్వీయ ప్రయోజనాల కోసం కుదువ పెట్టి చూచే వారిని కూడా ఈ ఎన్నికలలో ఓడించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

విద్యార్థి నాయకుని హర్షం

ప్రధాని ఇందిరాగాంధీ సూచనలను ప్రజాసమితి త్రోసివేయడంపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. దామోదరరెడ్డి హర్షం ప్రకటించారు.

ప్రజాసమితి అభ్యర్థుల గెలిపించడానికి విద్యార్థులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు

షేక్ అబ్దుల్లాతో పాకిస్తాన్ హైకమిషనర్ సజ్జత్ హైదరీ సమావేశం

న్యూఢిల్లీ జనవరి 5 [యు.ఎన్.ఐ]

పాకిస్తాన్ హైకమిషనర్ సజ్జత్ హైదరీ మొన్న షేక్‌అబ్దుల్లాను కలుసుకున్నారనీ, వారి సమావేశం దాదాపు ఒక గంటసేపు సాగిందనీ నేడందిన వార్తలనుబట్టి తెలియ వచ్చింది.

వైబిసైట్ నాయకుడు శ్రీ మీర్జా అఫ్జల్ బేగ్ కూడా ఈ సమావేశానికి హాజరైనట్టు తెలుస్తోంది.

ఇండియన్ ప్లయివుడ్ కంపెనీ ఉత్పత్తుల ప్రదర్శన

హైదరాబాద్ జనవరి 5

బొంబాయికి చెందిన ఇండియన్ ప్లయివుడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, భైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ ఇంజనీర్స్‌లో తన ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేసింది. దీనితో పాటు సాంకేతికప్రదర్శన కూడా ఏర్పాటు చేసారు.

ఈ ప్రదర్శనలు ఈ నెల 8వ తేదీ వరకు జరుగుతాయి.

ప్లైవుడ్‌ను అధికంగా తయారు చేసే కంపెనీలలో ఇండియన్ ప్లైవుడ్ కంపెనీ కూడా ఒకటి.

ప్లైవుడ్‌లోని వివిధ రకాలను ఈ ప్రదర్శనలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసారు.

ప్రదర్శన రోజూ సాయంత్రం 5-30 నుండి 8-30 గంటలవరకు తెరచి ఉంటుంది.

రాష్ట్రాలలో ఎన్నికల సంప్రతింపులు

(1 వ పేజీ తరువాయి)

కూడా వేరే అవకాశం ఉన్నది.

మద్రాసు : డి. ఎం. కె. నాయకత్వములో కమ్యూనిస్టుపార్టీ మరో ఐదుపార్టీలతో ఏర్పాటైన అభ్యుదయ ఐక్యసంఘటన జనవరి 8న సమావేశమై లోక్‌సభ ఎన్నికలలోఅనుసరించవలసినతంత్రాన్ని గురించి పరిశీలిస్తుంది.

చండీగడ్: పంజాబ్‌లో అధికార కాంగ్రెస్ అన్ని లోక్‌సభ స్థానాలకూ పోటీచేస్తుంది, అభ్యర్థుల ఎంపిక బాధ్యత తన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి, పార్టీ అధ్యక్షుడు శ్రీ జగజీవనరామ్‌కు అప్పగిస్తూ రాష్ట్రశాఖ కార్యవర్గం నేడు తీర్మానించింది.

జైపూర్, రాజస్థాన్ నుండి లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థులను గురించి ఒప్పందానికై ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘం, స్వతంత్ర, క్రాంతిదళ్ జరుపుతున్న చర్చలలో నేడు సంయుక్త సోషలిస్టుపార్టీ కూడా పాల్గొన్నది.

ఎన్నికల సర్దుబాట్లకు ఎస్.ఎస్.పి. సూత్రపాయంగా అంగీకరించినదని ఐక్య సంఘటన ప్రతినిధి ఒకరు చెప్పారు.

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

ఎంత బిరుసైన కేశములనైనా మెత్తగా చేస్తుంది—

వాటిని రోజంతా దువ్వినవి దువ్వినట్లు ఉంచుతుంది!

ఒత్తుగా, అందమైన కేశములు...

ఆరోగ్యమైన, నువాసనగల కేశములు.

రోజంతా దువ్వినవి దువ్వినట్లుగా ఉంచాడా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ ధర్మమా అని.

3 సైజుల సీసాలలో లభిస్తోంది.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, బొంబాయి

Copyright HPMA-21/70 Tel

తలనొప్పా? ఫ్లూ?

శాలాఫెన్

బాధానివారిణి మాత్రలు

చప్పున, చల్లగా మీ బాధని పోగొడ్తాయి

శాలాఫెన్ ఉన్నచోట బాధ ఉండదు

శాలాఫెన్ మాత్రలు ఇట్టి వరాలు దొరుకుతున్నాయి.
తలనొప్పి, పంటినొప్పి, ఫ్లూలక్షణాలు.
కండరాలనొప్పి - వీటికి శాలాఫెన్ పాడిమాడండి.
శాలాఫెన్ మాత్రలు పెద్దవి. గుణంలోకూడా గొప్పవి.
శాలాఫెన్ మాత్రల తయారుకి వాడబడే ఉత్తమ ఔషధోత్పత్తి ప్రమాణాలు ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసేవే.
ఇదే అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి.
అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు-4



FDSAS1081Te

కె.సి.పి.& దుర్గా సిమెంట్‌లో గట్టితనం, భద్రత మరియు స్థిరత్వం ఉన్నవి

గట్టితనం, భద్రత, స్థిరత్వం ప్రమాణాలలో

కె.సి.పి. & దుర్గా సిమెంట్ ప్రమాణాలు, బత్తిడి శక్తిలోను, మెదుపలోను, వగుళ్ళు పడకుండా ఉండటంలోనూ, గట్టి పడటానికి పట్టేకాలంలోనూ, భారత నిర్దిష్ట ప్రమాణములకంటె చాలా హెచ్చు. ఇటీవలి టెస్ట్ సర్టిఫికేట్ కాపీలకొరకు మా స్టాకిస్టులను అడగండి.



నాగార్జునసాగర్

పేటెంట్ సాంకేతిక సలహాలకు క్రింది వారిని సంప్రదించండి
ది సిమెంట్ సర్వీసెస్ బ్యూరో,
"ది గ్రోవ్" మదరాసు-18

ది కె.సి.పి. లిమిటెడ్
34, మౌంట్ రోడ్డు, మదరాసు-6.

ది ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్
సేల్స్ ఆఫీసు, విజయవాడ.

RAJASTHAN STATE LOTTERIES

17వ డ్రా ఫలితాలకు తమ ఏజంట్లకు అసంఖ్యాకమైన ఖాతాదార్లకు అభినందనలందజేస్తున్నారు.

నెం: ఎన్6/ఎఫ్ డి/ఎస్ఎస్ఎల్ క్యాంప్ జోధ్‌పూరి తేది: 1-1-1971

1971 సంవత్సరం జనవరి 1వ తేదీన జోధ్‌పూర్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన రాజస్థాన్ స్టేట్ లాటరీ 17వ డ్రా ఫలితాలు దిగువ పొందుపరచబడి యున్నవి:

మొదటి బహుమతి: రు: 10,00,000 ఎ- 107812
ప్రత్యేక బహుమతి: రు: 1,00,000 జి- 997588
(ప్రతిరోజు డ్రా ఫలితాల ఆధారంగా)
రెండవ బహుమతి: రు. 1,00,000 జి- 212684.

మూడవ బహుమతి: రు. 25 000 ఒక్కొక్కటి A 581813 H 881713 B 190033 C 709814 D 706701 E 483810 F 856449 G 066813

నాల్గవ బహుమతి: రు. 10,000 ఒక్కొక్కటి A 164931 H 062455 B 233682 C 407688 D 147838 E 177686 F 217853 G 837799

ఐదవ బహుమతి: రు. 1,000 ఒక్కొక్కటి

A 166332	B 124283	C 464759	D 153703	E 875548	F 206381	G 27[illegible]	H 156590
409272	294823	065652	596780	157854	87343	2[illegible]	938130
148683	968627	194260	149981	503119	599389	280752	486321
259471	590168	211002	713894	498978	687589	710531	217[illegible]
561859	119212	106180	217272	501540	154681	128730	501953

1000 కన్సోలేషన్ బహుమతులు: రు. 100/- ఒక్కొక్కటి దిగువ తెల్పిన ఐదు అంకెలలో అన్ని టికెట్లు పూర్తగును.

16542	79391	52540	95344	95504	93290	99741	99560	86505	07531
97661	76459	37071	44091	61385	86699	28333	85410	25493	98101

ప్రతి రోజు డ్రా ఫలితాలు:

ప్రతి వారం ప్రత్యేక బహుమతులు: రు. 5,000/ మరియు న్యూటర్ ఒక్కొక్కటి A 566277 D 050918 D 835611 F 413240.
రు: 5,000/- ఒక్కొక్కటి

F 547041	B 828560	G 368389	F 689506	H 696328	G 227723	H 918521	H 843532	C 836758	D 893533
E 897671	F 378418	G 913208	H 997092	D 485870	C 107652	G 606782	F 995350	H 844981	B 981513
H 520233	D 995638	G 568482	A 966521	F 836990	G 394488	H 884403	G 579604	C 940234	E 237702

రు: 500/- ప్రతి రోజు డ్రా బహుమతులు

D 315663	F 656940	A 860351	E 312098	G 907091	H 255308	B 877981	E 596713	D 077247	F 510122
A 568492	G 248514	G 224338	F 097069	D 012640	D 058133	B 593662	B 918990	H 274942	G 243058
G 088932	E 244318	H 627032	G 003878	E 276080	H 054133	A 055385	D 260619	D 518833	E 386938
B 851135	E 369592	A 923680	D 266030	F 986642	F 616759	D 156996	H 209680	H 106802	B 139311
D 393994	D 615649	A 555227	A 943774	E 677041	F 238227	E 802823	F 306184	H 897742	E 986737
C 884728	A 287566	G 295497	A 536516	B 844302	F 267854	G 537974	A 207731	A 646522	E 979921
F 018551	A 216544	C 371772	H 074621	C 376111	C 866488	D 273843	C 316429	B 675711	H 006284
E 063248	H 135153	H 354627	H 309248	G 120618	A 086013	E 089712	B 537751	B 657033	A 818596
H 318680	A 298581	H 828980	D 614761	A 037801	F 987443	B 502781	G 337429	G 676338	A 906555
D 904582	A 186371	H 342052	B 292695	G 288449	B 889009	D 295792	D 259902	F 218781	E 888197
A 311640	G 214726	D 015604	G 858721	H 865231	D 787700	H 973254	E 879467	D 344401	D 576639
E 496400	A 808862	B 936766	F 278251	B 234267	B 044412	A 200761	E 098696	C 028422	A 673879
D 063654	B 546414	H 060781	G 965462	B 973221	F 898132	F 327086	D 397641	C 570480	E 076828
B 081621	C 316891	G 904393	C 068516	G 086300	F 570264	H 538594	F 389680	E 938736	E 019961
H 307660	E 567698	B 807991	D 840403	A 974700	C 251580	B 977410	A 064333	B 815635	E 918304
H 358830	C 703330	G 008977	F 906177	H 267400	H 536548	E 000790	H 205020	D 409493	B 677938
F 686909	C 107380	H 076983	D 885830	F 837707	B 849094	G 247461	E 901322	A 227032	A 687464
E 994592	H 856684	F 087492	C 570613	A 057731	E 025991	F 847401	C 607824	B 677061	E 077783
E 078602	A 606113	C 886400	A 334635	H 217325	H 918851	F 922749	H 879972	G 727336	B 982859
B 998361	B 251090	C 248501	B 906731	B 382882	C 816619	A 863721	C 881132	D 498997	E 827453
C 768573	A 266906	A 219780	E 942961	F 544879	E 186830	G 298273	G 392181	H 076393	C 818780

ప్రత్యేక బహుమతి గెలుపొందిన టికెట్ నెంబరు కలిగివున్నట్టి ఇతర అన్నివరుసల్లో అన్ని టికెట్లు రు: 1 000/- ఒక్కొక్కటి కన్సోలేషన్ బహుమతిని పొందవచ్చును. ప్రతి రోజు డ్రా రు. 5,000/- 500/- గెలుపొందిన టికెట్లు అదే నెంబరు కలిగివున్న అన్ని టికెట్లు.

బహుమతి గెల్చుకున్న టికెట్లు కలిగివున్న వారు. బహుమతి గెల్చుకున్నట్టి టికెట్ వెనుక నదరు టికెట్‌దార్లు సంతకం చేసి బహుమతి డబ్బు పొందుటకు అడ్వాన్సు స్టాంపు రసీదును జతపరచి: డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్‌నకు 30-1-1971 తేదీలోపు అందజేయవలెను.

ఏజంట్లకు లక్కీ డిప్ ఫలితాలు:

Rs. 5000/- 268 Rs. 2500/- 309 Rs. 1000/- each (8) 404 299 339 134 370 440 399 & 409
Rs. 500/- each (15) 168 108 110 190 412 270 431 171 171 447 391 419 434 239 & 425
Rs. 250/- each (20) 261 383 398 291 222 394 289 186 332 195 432 291 450 129 158 182 418 451 180 & 419

5 లక్షలకు పైగా అమ్మకాలు:- శ్రీ ఇక్‌బాల్‌చంద్ ఖురానా, 3 ఖుర్షీద్ మార్కెట్, సాదర్‌బజార్ ఢిల్లీ.
5 లక్షలలోపు దిగువ తెల్పిన ఏజంట్లకు అనుమతించి అధిక సంఖ్య టికెట్ల అమ్మకానికి బహుమతి.
మొదటి బహుమతి: శ్రీమతి ఎస్. పాల్ 13/1, మహాత్మాగాంధీ రోడ్, కలకత్తా - 9.
[ఎ] శ్రీమతి ఎస్. పాల్ 79/2 పద్మవకూర్ రోడ్, కలకత్తా-20.
రెండవ బహుమతి: శ్రీ గ్యాన్‌చంద్ అజ్‌మీర్ మోతిసింగ్ భోమియాన్‌కా రాస్తా. జైపూర్.
[ఎ] శ్రీ ఛత్తార్‌సింగ్ కొఠారి, లింక్‌రోడ్, జైపూర్. [బి] శ్రీ అమర్‌సింగ్ వరాత్, ఎమ్. ఎస్. కొఠారాస్తా, జైపూర్.
3వ బహుమతి: మెసర్స్: నూతన్ బుక్ డిపో. భగత్‌సింగ్ మార్కెట్, ఢిల్లీ-27.
4వ బహుమతి: మెసర్స్. కిస్మత్ ఏజన్సీ, ఫీవలన్‌కా రాస్తా. జౌహరి బజార్, జైపూర్.
5వ బహుమతి: శ్రీ ఎస్. ఎస్. మార్వా, మోహన్‌సింగ్ పాలెస్, (102), న్యూఢిల్లీ.
[ఎ] శ్రీ దేవేంద్రసింగ్ మార్వా, 5325ఎ, షోరాకోతి, పహార్‌గంజ్, న్యూఢిల్లీ.
6వ బహుమతి: మెసర్స్: సుగల్‌చంద్ జైన్ అండ్ కంపెనీ, 320, ట్రిప్లికేన్ హైరోడ్, మద్రాసు-5.

18వ డ్రా ప్రకటన
10-2-71

మొదటి బహుమతి రు: 2,50,000/-

రెండవ బహుమతి రు: 50,000/-

ప్రత్యేక బహుమతి రు: 50,000/- (వ్రతిరోజు ఆధారంగా) మరియు 4 కన్సోలేషన్ బహుమతులు రు: 1 000/- రోజూ ఒక బహుమతి. ప్రత్యేకవార బహుమతులు ఆదివారం రోజు రు: 5,000/- ప్రతిరోజు డ్రా ప్రారంభం 10-1-71 నుండి మొత్తం బహుమతులు 2296.

(సం.)
డైరెక్టర్ స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

వేతనాల స్కేళ్ళ సవరణకై హైపవర్ సిబ్బంది ఆందోళన

ఉపముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, జనవరి 5 (ఎ.ఎస్ ఎస్)

వేతనాలస్కేళ్ళు సవరించాలని, నగరంలో పని చేస్తున్న వర్క్స్ చార్జ్డ్ ఉద్యోగులకు ఇంటిఅద్దె అలవెన్సు పరిధిని పెంచేయాలని కోరుతూ రాష్ట్ర హైవేస్ (రోడ్లు భవనాలు) శాఖ సిబ్బందిసంఘం, మంజీరా నీటిసరఫరా పథకం సిబ్బంది సంఘానికి చెందిన 500మంది గత బుధవారంనాడు ఒక ఊరేగింపు తీసారు

ఈ ఊరేగింపు గోషామహాల్‌లోని హైదరాబాద్ వాటర్‌వర్క్స్ కార్యాలయం నుండి బయలుదేరి సెక్రటేరియట్‌కు చేరుకుంది.

సి. ఐ. టి. యు. రాష్ట్రశాఖాధ్యక్షుడు శ్రీ పి. సత్యనారాయణ, పైరెండు సిబ్బంది సంఘాల అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మిదాస్, కార్యదర్శి శ్రీ ఎం. కె స్వామి, శ్రీ యూనుస్‌షరీఫ్, శ్రీనివాసన్‌తో కూడుకున్న ప్రతినిధివర్గం ఉపముఖ్యమంత్రి శ్రీ జె.వి. నర్సింగరావుకు ఒక మెమొరాండం సమర్పించారు.

వెంటనే తగినచర్య తైకొంటానని ఉపముఖ్యమంత్రి ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో పది స్థానాల నుండి మార్క్సిస్టుల పోటీ

విజయవాడ, జనవరి 5 (పి. టి ఐ)

లోక్‌సభకు జరగనున్న అర్ధాంతర ఎన్నికలలో రాష్ట్రంలో పదిస్థానాలనుండి తమపార్టీ పోటీ చేయనున్నట్టు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ ఎం. హనుమంతరావు తెలిపారు.

అధికార కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిలచే ప్రజాస్వామిక, విప్లవపక్షాలతోటి. వ్యక్తులతోటి సర్దుబాట్లకు సిద్ధమేననికూడా ఆయన చెప్పారు

ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘ్, స్వతంత్రపార్టీలు కేవలం అభివృద్ధి నిరోధక పార్టీలేనని ఆయన అన్నారు

అధికార కాంగ్రెస్‌తో సర్దుబాట్లకు యత్నించి వైఫల్యం విడనాడనంతవరకూ ఎన్నికలకు మితవాద కమ్యూనిస్టుపార్టీ ఎన్ని విజ్ఞప్తులుచేసినా ప్రయోజనంలేదని ఆయన అన్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు పూర్తఅయిన అనంతరం నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

పశ్చిమబెంగాల్ విధాననభకు వెంటనే ఎన్నికలు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ప్రజాసమితితో ప్రధాని చర్చలు జరపడంకేవలంఅవకాశవాదమని కమిటి విమర్శించినది. ఆయత్నాలన్నీ విచ్ఛిన్నకర చర్యలేనని, రాష్ట్ర సమైక్యతకే తాము కట్టుబడి ఉన్నామని కమిటి తన ప్రకటనలో పేర్కొన్నది.

జర్నలిస్టుల సమాఖ్య సమావేశాలు వాయిదా

అహ్మదాబాద్, జనవరి 5 (యు.ఎన్. ఐ)

జనవరి 19న ఇక్కడ జరుగవలసిన పర్కింగ్ జర్నలిస్టుల జాతీయ సమాఖ్య వార్షికసమావేశాలు వాయిదాపడినవి.

లోక్‌సభకు జరుగుతున్న అర్ధాంతర ఎన్నికలదృష్ట్యా ఇలా వాయిదావేయవలసి వచ్చినదని ఆహ్వానసంఘం ఒక ప్రకటనలో తెలిపినది.

మార్చి లేదా ఏప్రిల్‌మాసంలో ఈసమావేశం జరుగవచ్చునని ఆప్రకటనలో పేర్కొంటారు.

నేడు అధికారకాంగ్రెసు, పి. ఎస్. పి. నాయకుల మధ్య సంప్రదింపులు

న్యూఢిల్లీ జనవరి 5 (యు ఎస్.ఐ)

ఉభయ పార్టీల మధ్య సహకారానికి సంబంధించి అధికార కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు పార్టీల మధ్య రేపు తిరిగి సంప్రదింపులు జరుగుతాయి.

అర్ధాంతర ఎన్నికలలో సర్దుబాట్లు కూడా ఈ సంప్రదింపులలో ఒక అంశం. అధికార కాంగ్రెసులో జరిగే సర్దుబాటే దైనా జాతీయ స్థాయిలో జరగాలని ఇటీవల పి.ఎస్.పి. జాతీయ మహాసభ పునరుద్ఘాటించినది.

సుబ్లేడు గ్రామంలో హైస్కూల్ భవన ప్రారంభోత్సవం

ఖమ్మం, జనవరి 5

సుబ్లేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎస్. సిద్ధారెడ్డి గత నెల 29 వ తేదీన ప్రారంభోత్సవం చేసారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఆర్. భువనసుందరరెడ్డి అధ్యక్షత వహించారు.

భవన నిర్మాణానికి అయిన మొత్తాన్ని తెలంగాణా ప్రాంతీయ కమిటి నిధుల నుండి కేటాయించారు.

తల్లిదండ్రులు తమపిల్లలకు సక్రమంగా విద్యాభ్యాసం చేయించుకోవాలనీ, షెడ్యూలు కులాలకై ఏర్పాటు చేసిన హాస్టల్ పనులు వినియోగించుకోవాలనీ మంత్రి తమ ప్రసంగంలో గ్రామస్థులను కోరారు.

హిందూ మహాసముద్రంలో నౌకా-విమాన స్థావరానికి అమెరికా యత్నాలు

వాషింగ్టన్, జనవరి 4 (రాయిటర్)

హిందూ మహాసముద్రంలోని డేగో గార్సియా దీవిపై అమెరికా-బ్రిటన్లు సంయుక్తంగా నిర్మించదలచే విమాన, నౌకారవాణా స్థావరానికై రీలక్షల 40 వేల డాలర్లను మంజూరు చేయాలనే ప్రెసిడెంట్ నిక్సన్ ప్రతిపాదనను అమెరికా పార్లమెంటు ఆమోదించింది హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెరుగుతున్న సోవియట్ నౌకల సంచలనానికి ప్రతిగా అమెరికా బ్రిటన్‌లు ఈస్థావరాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించాయి.

హిందూ మహాసముద్రంలో సంచరించే అమెరికా బ్రిటన్ విమానాలు నౌకలకు ఈ స్థావరం అధికంగా ఉపయోగ పడుతుందని, ఉత్తర ఇథియోపియాలోని అమెరికా సమాచార, ఉపగ్రహాల పరిశీలనా స్థావరానికి ప్రత్యామ్నాయంగా ఉపయోగ పడుతుందని భావిస్తున్నారు.

కమలాపురంలో గ్రామ సభ

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, జనవరి 5

హుజూరాబాద్ సమితి కమలాపురంలో గ్రామ సభ జరిగింది. ఈసభకు గ్రామ సర్పంచ్ శ్రీ వి పున్నంచందర్ అధ్యక్షతవహించారు

గ్రామ అభివృద్ధిని వివరిస్తూ నివేదికను చదివారు. గ్రామంలోని హరిజన వాడకు రోడ్డు వేయించుటకు సమితివారు అంగీకరించారు. గత నాలుగు సంవత్సరాల నుండి బాకీ ఉన్న ఇళ్ళ పన్నులు పూర్తిగా వసూలుచేశామని సభలో తెలియ చేసినారు

హుజూరాబాద్ సమితి అధికారులు, అనధికారులు ఈసభలో పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ వందన సమర్పణ సారు.

వికారాబాద్ సమీపాన కాలేజీ భవనానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్, జనవరి 5

ఇక్కడికి పైబుదూరానదున్న అనంతగిరి కొండల దిగువప్రాంతంలోని 24 ఎకరాల విశాల ప్రదేశంలో నిర్మించిన అనంత పద్మనాభ ఆర్ట్స్ సైన్సు కళాశాల భవనానికి గతనెల 30వదేదీన ప్రారంభోత్సవం చేసారు

ఇప్పటివరకు సుమారు 7కోటేల రూపాయల వ్యయంతో 3 ఉపన్యాస మందిరాలు రెండు ప్రయోగశాలలు, ఒక స్టోరు గదిని నిర్మించారు.

కళాశాల కార్యదర్శి, హైదరాబాద్‌జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ ముజ్జ దీర వల్లప్ప ప్రథమంగా దీపారాధన చేసిన తర్వాత వాస్తుపూజ ప్రారంభించారు.

మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ ఎస్.పి.ఎస్. శర్మ, పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకర్‌రెడ్డి, కాలేజ ప్రిన్సిపాల్ శ్రీ లజపతిరాయ్, వికారాబాద్ సర్పంచ్ శ్రీ సి. విశ్వనాథం, కల్కొడ గామసర్పంచ్ శ్రీ ఎ. లాల్‌రెడ్డి, ఇతర అధికార అనధికారులు ఈ కార్యక్రమానికి హాజరైనారు

ఐ. ఎల్. టి. డి. కార్మిక మహాసభ సమాప్తం

విజయవాడ, జనవరి 5 (పిటిఐ)

అనేక ప్రధాన సమస్యలపై మేనేజ్‌మెంటువారి నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ నిన్న జరిగిన ఐ.ఎల్.టి.డి. కార్మికుల 31వ మహాసభ ఒక తీర్మానం ఆమోదించినది.

ఫిబ్రవరి 8న నిరసనదినం జరపాలని మార్చి 25న ఒక రోజు నిరసన సమ్మె జరపాలని నిర్ణయించారు.

శ్రీ బి ఎన్ మహదేవన్ అధ్యక్షులుగాను, శ్రీ టి బాచేశ్వరశర్మను ప్రధాన కార్యదర్శిగాను తిరిగి ఎన్నుకున్నారు.

జలంధర్ జిల్లా నక్సలైట్ నాయకుని కాల్చివేత

చండీగఢ్ జనవరి 5 (యు ఎన్. ఐ)

జలంధర్ జిల్లా నక్సలైట్ నాయకుడు ఇకాల్‌సింగ్‌ను ఈ నెల 2వ తేదీన భాన్సర్ గ్రామంవద్ద జరిగిన సంఘర్షణలో పోలీసులు కాల్చివేసినట్టు అధికార ప్రతినిధి ఒకరుడు నిన్న ఇక్కడ తెలిపారు

ఇక్బాల్‌సింగ్ అరెస్టుకు తోడ్పడితే వారికి ఐదువేల రూపాయల బహుమానం ఇస్తామని ప్రభుత్వం లోగడ ప్రకటించినది.

లైఫ్ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చటం ప్రకారం స్థాపితం)

హైదరాబాదు డివిజన్ ఆఫీసు

శ్రీ యాదవరావు రాములు గంధేవార్, కాటన్ మర్చంట్ ఆదిలాబాదుగారికి మేము జారీచేసిన జీవిత భీమా పాలసీ నం. 126977[illegible] బోనస్. అరియవచ్చినందున నేటి నుండి ఐదు నెల రోజులలో మారు పట్టి అభ్యంతరములు అందనిపక్షంలో డూప్లికేటు పాలసీని జారీ చేయగలము.

స్థలము:
హైదరాబాదు-4
తేది: 6-1-71

సం॥ ఎస్.ఎస్. శివం
సం॥ ఎస్.టి.వి. చారి
అధికారియేటింగ్ డివిజనల్ మేనేజర్

(ఆర్-4842)

సం పదించండి

దేవదేవులు శ్రీ డి.ఎన్. రావు గారు మీ మీకుమారుని చూచుగని హస్తమును చూచారు భూత భవిష్యత్ వర్తమాన విషయములు అద్భుతంగా జోతిష్యం చెప్పగలరు.

మరాం
తాజ్ మహల్ హోటల్ } రూం నెం: 6 ఫోన్ నెం: 70105
సికింద్రాబాద్

(R-5856)

4వ వారం

సర్కస్ ప్రపంచంలో ప్రప్రథమంగా... భారతదేశంలోనేకాదు, ఆసియా అంతటిలోనూ ... "చెకోస్లోవాకియా కివాల్రింగ్ రాకెట్"

సకుటుంబముగా చూచి ఆనందించండి.

బాంబే సర్కస్

పరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్.
ఫోన్: 76015
రోజు 3 ఆటలు: 3-30, 6-30 గం
ప్రతిశని, ఆదివారములు, సెలవుదినములు 3 ఆటలు: 1-00, 3-30, 6-30 గం.

ఈ సర్కస్ ఎట్టి పరిస్థితిలోనూ హైదరాబాదులో ప్రదర్శింపబడదని గ్రహింతవలెను.

స్త్రీలకు ప్రత్యేకవసతి గలదు

(IZRA)

నేడే చూడండి

మీనమేషాలాడే యవ్వనం, అపురూపమైన సౌందర్యం, ఆద్యంతమైన ఆకర్షణలతో అభినేత్రి ముంతాజ్ మీకు దర్శనమిస్తుంది. తన జీవితంలో మున్నెన్నడూ ప్రదర్శించని ముంతాజ్ అత్యద్భుత నటనను ఈ చిత్రంలో చూచి ఆనందించండి.

పరదేశి

తా॥ ముంతాజ్, బిశ్వజిత్, కానన్‌కౌశల్, సుజీత్‌కుమార్. జీవన్, షణ్ముఖం, పద్మ, జయశ్రీటి.
నిర్మాత దర్శకుడు. కుందన్‌కుమార్
సంగీతం: చిత్రగుప్త

నవరంగ్ ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్
సుదర్శన్ ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్
ఆశా షాలిబండ
మినర్వా సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 3-15, 6-30. 9-30
మరియు లక్ష్మి-వరంగల్
రషీద్ మెహతా అండ్ కో. రిలీజ్

ఆకాశవాణి

గురువారం 7-1-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ(740 కిలో హై.)
62-50 మీ (4800 కిలో హై)
ఉ॥ 6.25 నుండి 8-45 వరకు
42.02 మీ (7140 కిలోహై)
ఉ॥ 8-00 నుండి 9-30 వరకు
42.02 మీ (7140 కిలో హై.)
ఉ॥ 9-45 నుండి సా॥ 5-15 వరకు
62.50 మీ (4800 కిలో హై)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10భక్తి రంజని 6-40 వాద్యగోష్ఠి 7-00తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 సంస్కృత పాఠం 7-45 సంకీర్తనం 8-00 హిందీలోవార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-05 చిత్రసీమ 12-20హిందీ పాఠము 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 హెచ్. ఎస్. గురురాజ-చార్ 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 హిందూస్థానీసంగీతం5-55 ప్రసారవిశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం 6-30 బాలవిహార్ 7-00 తెలుగులో వార్తలు 7-15 పురాణ కాలక్షేపం 7-30 కర్ణాటక సంగీతం 8-00 ప్రసంగం 8-30 మీరు కోరిన పాటలు 8-45 హిందీలో వార్తలు (కడప, విశాఖపట్టణాలు మాత్రమే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 మేధావుల సదస్సు 9-30 రసమంజరి సాహిత్యకార్యక్రమము 10-00 హెచ్.ఎస్. గురురాజాచార్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

333-3 మీ (900 కిలో హై.)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు శనివారములు మాత్రము
సా॥ 5-55 నుండి రా॥ 11-05 వరకు

విశాఖపట్నం

322.6మీ (930 కిలోహై.)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

హైదరాబాదు-బి

217.4 మీ (1380 కిలో హై.)
ఉ॥ 6-00 వందేమాతరం 6-10భక్తి సంగీత్ 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భీమ్‌సేన్ జోషి 7-15 విద్యార్థులకు 7-45 సుగం సంగీత్ 8-30 చిత్రపటసీమ 9-00 ప్రసారసమాప్తి

మ॥ 2-00 నిలయవిద్యాంసుడు ఏయిలీ: 2-10 ఉర్దూలో వార్తలు 2-20 నిలయవిద్యాంసుడు: పయిలీస్ 2-30 శాస్త్రీయ సంగీత్ 2-50 సుగం సంగీత్ 3-00 ప్రసారసమాప్తి

సా॥ 6-00 చిత్రపటసీమ 7-30 వార్తా సమీక్ష 6-45 కర్ణాటక సంగీతం 6-15 కిదంబ కార్యక్రమము 7-45 చిత్రసీమ 8-15 భీమ్‌సేన్ జోషి 8-45 హిందీలో వార్తలు9-00 చిత్రపటసీమ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్మికక్రమము 10-30జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలో హై.)
ఉ 6-00 వందేమాతరం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 పొలం పనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సినియర్లకు)7-30సంస్కృత పాఠం (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సుబద్ధ సంగీత్ 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 చిత్రతరంగిణి 12-05 పండిట్ రవిశంకర్, అం అర్జర్ ఖాన్: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 ఎస్ సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 పనిపంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 సంధుల శ్రీరామమూర్తి 2-30 ప్రసార సమాప్తి

సా॥ 5-30 సంధుల శ్రీరామమూర్తి 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామలక్ష్మి 6-25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 6-30 ఉర్దూలో కార్యక్రమము 6-45 చిత్రతరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు 7-45 యువధారతి 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-30 రసమంజరి సాహిత్యకార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 10-00 రాధ, జయలక్ష్మి 10-30 ఆంగ్లములోవార్తలు10-35 జనగణమన, ప్రసారసమాప్తి.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastry.